

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక


17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 261 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, డిసెంబర్, 23 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



GOVERNMENT OF ANDHRA PRADESH
Handicapped Welfare Department
MEDICAL CERTIFICATE FOR ORTHOPAEDICALLY HANDICAPPED CANDIDATE
Issued G.O. Ms. No. 109 WDCW Dept. dated : 15-6-1992
Certified that I Dr. I. KAMESHWAR Registration No. 37032 have this 18 day of APRIL 2013 examined the candidate whose particulars are given below :
1. Name of the Candidate : DR PENDEM VENKAT RAMANA
2. Father's Name : PENDEM PANDU
3. R/o. : THUNGATHURTHY
4. Mandal : THUNGATHURTHY
5. Dist. : NALGONDA
6. Sex : MALE
7. Approximate Age :
8. Identification Marks :
9. a) Name of Disability (Tick relevant from following list) Post Polio Paralysis Hemiplegia Quadraplegia Malunite fracture nerve paralysis uppe extremity Lowe Extremity Limp painful shortening deformity congenital acqired above kneehip Hemipelvecte myayemes diseaes wit fingers below elbow above elbow shoulders fore quarter, unilateral bilateral :
b) Extent of Disability (Estimate in percentage) (MC Bride Scale)
On Anatomic Functional (Parents) Assesment Examiner's Assesment :
Economical basis mention as percentage :
c) Use of applicant (Tick relevant from following list) Caliper crutch above knee below knee prosthesis cance Unilateral bilateral above elbow below elbow Hemi pelvectomy shoulder disarticulation :
d) Any operation done or indicated (Photograph attested) :
e) To show the nature of Disability and any applicanace is used :
DR. I. KAMESHWAR MS (Ortho) CIVIL SURGEON SPECIALIST (ORTHO)
Dr. K. SURESH KUMAR
Signature of the Candidate
Reg. No. 37032 Dist. Hospital, Nalgonda.
Signature of the Orthopaedic Surgeon
6/7

## కాలం చెల్లిన నకిలీ సర్టిఫికెట్‌తో..

# ప్రభుత్వ రాయితీలు..?

- ఖమ్మం డిఎంహెచ్ఓ కార్యాలయంలో అవినీతి అధికారి...?
- వివరాలు అడిగితే... విలేకరులపై ఒంటి కాలు పై లేచిన అవినీతి డాక్టర్...
- సూర్యాపేట వివరాలు గోప్యమట... కేవలం ఖమ్మం జిల్లా సమాచారం మాత్రమే అడగాలట...?
- ఛాంబర్ లోని ఉద్యోగులను రెచ్చగొట్టి ఉసిగొల్పే ప్రయత్నం...?
- సూర్యాపేటలో కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త..?



12లో..



అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది...

## కాంగ్రెస్ పార్టీయేనా?: కిషన్ రెడ్డి

హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై దాడి
రాళ్లు విసిరి, పూలకుండీలు ధ్వంసం చేసిన విద్యార్థి జేఏసీ నేతలు
కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి ఇదే నిదర్శనమన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్, 22, తెలంగాణ పత్రిక : హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై విద్యార్థి సంఘాల నేతలు రాళ్ల దాడికి పాల్పడడం పట్ల కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి స్పందించారు. అల్లు అర్జున్ నివాసంపై రాళ్ల దాడి ఘటన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శాంతిభద్రతలు దిగ్భ్రాంతికర రీతిలో క్షీణించాయన్న వాస్తవాన్ని ఎత్తిచూపుతోందని పేర్కొన్నారు. పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడంలోనూ, వారికి రక్షణ కల్పించడంలోనూ పాలకుల అసమర్థత ప్రతిఫలిస్తోందని విమర్శించారు. నటులను, చిత్రపరిశ్రమను టార్గెట్ చేయడం అనేది తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనిపిస్తున్న ప్రమాదకర ధోరణి అని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ నివాసంపై దాడి వెనకున్నది కాంగ్రెస్ పార్టీయేనా? ఇది కాంగ్రెస్ ప్రోత్సాహంతో జరిగిన దాడేనా? అని సందేహం వెలిబుచ్చారు. ఈ మేరకు దాడి వీడియోను కూడా కిషన్ రెడ్డి పంచుకున్నారు.



## అల్లు అర్జున్ ఇంటి వద్ద

# ఉద్రిక్తత...

- అల్లు అర్జున్ నివాసం ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన
- నివాసంలోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నం
- అల్లు అర్జున్ ఇంటిపైకి రాళ్లు, టమాటాలు విసిరిన వైనం
- హైదరాబాదులో అల్లు అర్జున్ నివాసంపై దాడి
- రాళ్లు, టమాటాలు విసిరిన ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు
- ఇంత దారుణమా అంటూ విష్ణువర్ధన్ రెడ్డి ట్వీట్ - సిగ్గుపడాలంటూ వ్యాఖ్యలు...

హైదరాబాద్,డిసెంబర్, 22, తెలంగాణ పత్రిక : హైదరాబాదులో నేడు అల్లు అర్జున్ నివాసాన్ని విద్యార్థి సంఘాలు ముట్టడించడం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఒక్కసారిగా దూసుకువచ్చిన ఓయూ విద్యార్థి జేఏసీ నేతలు అల్లు అర్జున్ ఇంటి గోడ ఎక్కి రాళ్లు విసిరారు. నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ గేటు ముందు బైఠాయించారు. బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ వారు డిమాండ్ చేస్తూ అల్లు అర్జున్ ఇంటిని



ముట్టడించేందుకు యత్నించారు. దీనిపై విష్ణువర్ధన్ రెడ్డి స్పందించారు. తెలంగాణలో దారుణమైన దృశ్యాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దక్షిణ భారతదేశంలోనే అత్యధిక పన్ను చెల్లింపుదారుడైన అల్లు అర్జున్ ను టార్గెట్ చేసిందని ఆరోపించారు. ఒక జాతీయ స్థాయి హీరోకు వ్యతిరేకంగా రాళ్లు విసరడం,వేధింపులకు పాల్పడడం చూస్తుంటే, ప్రముఖ వ్యక్తుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో అర్థమవుతోంది అని విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు.

అల్లు అర్జున్ నివాసంపై దాడిని ఖండించిన

## సీఎం రేవంత్




హైదరాబాదులో స్టార్ హీరో అల్లు అర్జున్ నివాసంపై దాడి
సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నానంటూ రేవంత్ రెడ్డి ప్రకటన
శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ఆదేశాలు

హైదరాబాద్,డిసెంబర్, 22, తెలంగాణ పత్రిక : హైదరాబాదులో టాలీవుడ్‌స్టార్ హీరో అల్లు అర్జున్ నివాస ంపై దాడి జరగడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నట్టు తెలిపారు.శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీస్ కమిషనర్ ను ఆదేశిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు.

# డేంజర్ జోన్ లో ఢిల్లీ..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 : దేశ రాజధానిని పొంగమంచు, కాలుష్యం ఇబ్బంది పెడుతున్నాయి. నెల రోజులుగా ఇబ్బంది పడుతున్న ఢిల్లీ వాసులను మూడు రోజులుగా పరిస్థితులు మరింత కష్టంగా, కఠినంగా మార్చాయి. మారిన వాతావరణం, పడిపోతున్న ఉష్ణోగ్రతలు ఊపిరి సడలకుండా చేస్తున్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం, ఢిల్లీలో మొత్తం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఉదయం 7:15 గంటలకు 442 వద్ద నమోదైంది, జాతీయ రాజధానిలోని అనేక ప్రాంతాలు 400 నుంచి 500 మధ్య స్థాయిలను నమోదు చేస్తున్నాయి.పొగ మంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో విజిబిలిటీ 300 మీటర్లకు పడిపోయిన తర్వాత తక్కువ?విజిబిలిటీ విధానాలతో ప్రాంతం అంతటా దృశ్యమానత గణనీయంగా తగ్గింది. ఆనంద్ విహార్ (481), అశోక్ విహార్ (461), బురారీ క్రాసింగ్ (483), మరియు నెహ్రూ నగర్ (480) సహా ఢిల్లీలోని కీలక ప్రాంతాలు భయంకరమైన అఖఇ స్థాయిలను నివేదించాయి. అలీపూర్, జహంగీర్‌పురి మరియు ముండ్కా వంటి ఇతర ప్రముఖ స్థానాలు వరుసగా 443, 469 మరియు 473 అఖఇ స్థాయిలను నమోదు



చేశాయి.ఎన్‌సీఆర్‌లోని పొరుగు ప్రాంతాలు కూడా పేలవమైన గాలి నాణ్యతను ఎదుర్కొన్నాయి, హర్యానాలోని ఫరీదాబాద్‌లో గాలి నాణ్యత స్థాయిలు 263, గురుగ్రామ్‌లో 392 మరియు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో 390, గ్రేటర్ నోయిడాలో 330, నోయిడా 364 వద్ద ఉన్నాయి.

## ముఖ్యమంత్రికి అల్లు అర్జున్

# క్షమాపణ చెప్పాలి: మంత్రి కోమటిరెడ్డి

అల్లు అర్జున్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన
రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని స్పష్టీకరణ



హైదరాబాద్,డిసెంబర్, 22, తెలంగాణ పత్రిక :టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ నిన్న ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బతీశారని అల్లు అర్జున్ మాట్లాడుతున్నారని... బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు తన లీగల్ టీమ్ ఒప్పుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కోమటిరెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.

# వినూత్న ఆలోచన తో దివ్యాంగుల జీవితాల్లో వెలుగు

# నూతనత్వం తో దివ్యాంగులకు ఉద్యోగాల కల్పన

## రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్స్ లకు ఉపాధి కల్పించేందుకు దేశంలోనే ప్రప్రథమ పెట్రోల్ బంక్ ఏర్పాటు-వినియోగదారుల నుంచి అపూర్వ స్పందన-తోడ్పాటు అందించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల, డిసెంబర్ 22,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్స్, లకు ఉపాధి కల్పించే మంచి కార్యక్రామానికి శ్రీకారం చుట్టింది రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార యంత్రాంగం 24 గంటలు నిరంతరాయం గా నాణ్యమైన సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నది.

తక్కువ వ్యవధిలోనే వినియోగదారుల మెప్పు పొందుతూ దిగ్విజయంగా కొనసాగు తుంది.ఆర్థిక పునరావాసం కింద దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ బంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో రూ. 2.50 కోట్ల విలువైన భూమి రాజన్న సిరిసిల్ల అధికార యంత్రాంగం కేటాయించింది. రూ. 2.50 కోట్ల తో ఐ.ఓ.సీ.ఎల్ యాజమాన్యం మంజూరు చేసి బంక్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేతృత్వంలో జిల్లా సంక్షేమ శాఖా ఆద్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది.సిరిసిల్ల రెండో బై పాస్ రోడ్ లో.... సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ నుంచి రగుడు వరకు ఉన్న రెండో బై పాస్ రోడ్ లోని ప్రభుత్వ వైద్య కళా శాల సమీపంలో ఐ.ఓ.సీ.ఎల్ ఆద్వర్యంలో బంక్ ను నిర్మించారు. ఈ నెల 7వ తేదీన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడి పల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి ప్రారంభించారు. 24 మందికి ఉపాధి... జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 24 మంది దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు పెట్రోల్ బంక్ లో ఉపాధి కల్పించేందుకు అధికారులు ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు. ప్రతి రోజూ 24 గంటలు సేవలు అందిస్తున్నారు. మూడు షిఫ్ట్ లలో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు.రోజుకు రూ. లక్ష సరుకు అమ్మకాలు.. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బంక్ లో వినియోగదారులకు సేవలు అందుతున్నాయి. నాణ్యత, కొలతల్లో మంచి గుర్తింపు సాధించి ముందుకు సాగుతుంది. స్వల్ప వ్యవధిలోనే ప్రతి రోజు దాదాపు రూ. లక్ష విలువైన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేస్తున్నారంటే ఈ బంక్ కు వినియోగదారుల నుంచి ఎలాంటి స్పందన ఉందో తెలుస్తుంది.తోడ్పాటు అందించాలి

::కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశాము. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పిస్తున్నము. నాణ్యమైన సేవలు వినియోగదారులకు అందుతున్నాయి. అందరూ పెట్రోల్ బంక్ సేవలు వినియోగించుకుని దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు తోడ్పాటు అందించాలి. ప్రభుత్వానికి కృతజ్ఞతలు...వేముల శ్రీనివాస్, తడగొండ, బోయినపల్లి మండలం మా లాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం గొప్ప విషయం. మాకు బంక్ నిర్వహణ పై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

**ఆర్థికంగా భరోసా... ఆకుల సంధ్య, పెద్దూర్**

పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి మాకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చాలా గొప్పది. మాకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కల్పించారు.వెల్ది గణేష్, సిరిసిల్ల నేను డిగ్రీ పూర్తి చేశాను. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని తెలిసి ఇక్కడ దరఖాస్తూ చేసుకున్న, నాకు ఇక్కడ ఉద్యోగం ఇచ్చారు.




## వెంకట్రావుపేట లక్ష్మీనరసింహాస్వామి ఆలయ ప్రాంగణ నవగ్రహ భూమి పూజ మహోత్సవం....



మల్లాపూర్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో ఆదివారం రోజున శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నవగ్రహఆలయ నిర్మాణానికి కావలసిన 1.60, 000/- మొత్తం విరాళాన్ని గొర్రెపల్లి గ్రామానికి చెందిన గెల్లి మల్లేష్-రజిత అందించి భూమి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, మరియు ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు..

## నిజామాబాద్ జిల్లాలో పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనచేసిన పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహా





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:22: నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా.ఆర్. భూపతి రెడ్డి కలిసి మర్యదపూర్వకంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించిన నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ బాదవత్ తార చంద్ నాయక్.

# సారంగాపూర్ లో గత సంవత్సరం నుండి డ్రోన్ సేవల్లో ఆగ్రస్ రైతూసేవ కేంద్రం పెంబట్ల

సారంగాపూర్ మండల్ (డిసెంబర్ 22) తెలంగాణ దినపత్రిక : డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది. విత్తనాలు చల్లుకోవడం నుంచి ఎరువులు, పురుగు మందులు వేయుడం, పంటల అంచనా, పంటలకు అందించాల్సిన పోషకాలు అందించడంతో పాటు పలు అంశాల్లో ఈ టెక్నాలజీ ప్రయోజనకారిగా మారింది. డ్రోన్.. ఇందు గలదు అందులేదు అన్న సందేహం లేదు.. ఎందెందు వెతికినా అందదు కలదు. అవును ఇప్పుడు గాల్లో చక్కర్లు కొట్టేందుకు ఈడ ఆడ అన్న తేడా లేదంటూ దూసుకుపోతోంది. పెళ్లిళ్లకు మాత్రమే పరిమితం అయిన డ్రోన్లు.. నా రూటే సపరేట్ అంటూ.. బహిరంగ సభలు, నాయకుల పాదయాత్రలతో మరింత వేగం పెంచింది.. అక్కడితో ఆగిపోతే అది డ్రోన్ ఎందుకు అవుతుంది.. తాజాగా సరిహద్దులు దాటి సైనికుల రంగంలోకి దిగింది. జవాన్ కోసం మాత్రమే కాదు తాజాగా జై కిషాన్ అంటూ నినదిస్తోంది. పంటల సాగు కు తోడ్పడుతూ.. మందుల పిచికారికి నేనుసైతం అంటూ అన్నదాతకు అండగా నిలుస్తోంది డ్రోన్. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన అగ్రోస్ రైతు సేవకేంద్రం పెంబట్ల యాజమాన్యం వ్యవసాయ పనుల్లో ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది.

గత సంవత్సరం నుండి కూలీల కొరత, ఖర్చులు పెరగడంతో డ్రోన్ల ద్వారా మందులు పిచికారీ చేస్తూ ఎకరానికి 3000 చొప్పున ఆదా చేయగలుగుతున్నారు. డ్రోన్ ను వాడటం ద్వారా ఒక ఎకరానికి కేవలం 450-500 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. అంతేకాదు..దీంతో



ఆర్థిక కష్టాల నుండి అవలీలగా బయటపడ గలుగుతున్నానని చెప్తున్నాడు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం పెంబట్ల ప్రొపరేటర్ ఆరే మహేష్.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతు మందుల పిచికారికి 5 గురు కూలీలు చేసే పనిని డ్రోన్ ఒక్కటే చేస్తుంది. టైం కూడా 60 శాతం ఆదా అవుతోందని.. నీరు, మందు ఖర్చును, సమయాన్ని తగ్గించవచ్చని చెప్తున్నాడు. పొలంలో మొక్కలన్నింటికి సమానంగా మందును పిచికారి చేయవచ్చు. డ్రోన్‌కు అనుసంధానం చేసి స్మార్ట్‌ఫోన్ ద్వారా పొలంలో కావాల్సిన చోట డ్రోన్ సాయంతో పిచికారి చేయవచ్చు అని చెప్తున్నాడు మహేష్. ఈ సందర్భంగా అగ్రోస్ రైతు సేవాకేంద్రం పెంబట్ల ఆరే మహేష్, ఆరే మనోహర్ ,డ్రోన్ పైలెట్ అబ్దుల్ కరీం ,రమణ రాయిల్ల, కో- పైలెట్ రాజ్కుమార్,రైతు సిగిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే స్పందిస్తే...

## పాలకుర్తి మున్సిపాలిటీగా మారదా...!!






పాలకుర్తి,డిసెంబర్ 21(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేజర్ గ్రామ పంచాయతీలను మున్సి పాలిటీలుగా మారుస్తున్న తరుణంలో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు మేజర్ గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చబోతున్నారు అలాంటి తరుణంలో పాలకుర్తి ప్రజానికం మా నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీగా మారేనా అని ప్రజలు అనుకుంటున్నారు. పాలకులు తలుసుకుంటే మున్సిపాలిటీగా మారడానికి అన్ని అర్హతలు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రానికి ఉన్నాయి. మున్సిపాలిటీగా మారడానికి నియోజకవర్గ కేంద్రానికి ఉన్న అర్హతలు.. మేజర్ గ్రామ పంచాయతీ:.... పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం దినదినం అభివృద్ధి చెందుతుంది. మేజర్ గ్రామపంచాయతీగా ప్రజల మన్ననలు పొందుతుంది. మున్సిపాలిటీగా మారితే ప్రజలకు ఎన్నో మెరుగైన సేవలు అందించవచ్చు.

రవాణా సౌకర్యం:.... పాలకుర్తి నియోజకవర్గం కేంద్రం నుండి వరంగల్, జనగామ, తొర్రూరు, సూర్యాపేట లకు మెరుగైన రవాణా సౌకర్యం తో పాటు బస్టాండ్ సౌకర్యం కూడా కలదు. త్వరలో బస్టాండు ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నది. వైద్య సదుపాయం:.... నియోజకవర్గ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ దవాఖానను 50 పడకలుగా మార్చబోతున్నారు. మున్సిపాలిటీగా మారితే వందపడకల ఆసుపత్రిగా మారి బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైద్య సదుపాయం కల్పించిన వాళ్ళం అవుతామని విద్యావేత్తలు అంటున్నారు.

విద్యా సౌకర్యం:....... నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తు న్నటువంటి వెలుగు, కస్తూర్బా ఎస్సీ, బీసీ హాస్టల్ సదుపాయాలు కలవు. మున్సిపాలిటీగా మారితే నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలతో పాటు ప్రజలకు ఉచిత విద్యా సౌకర్యం కలుగుతుంది. పాలకుర్తి నియోజకవర్గం విద్యా కేంద్రంగా మారుతుంది. పర్యాటక కేంద్రం:........ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వల్మీడీ, పాలకుర్తి, బొమ్మెర గ్రామాలను పర్యాటక కేంద్రాలుగా మార్చి అభివృద్ధి చేస్తున్నారు. ఎందరో కవులకు నిలయమైన పాలకుర్తి గడ్డ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే పాలకులు స్పందించి నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీ సోమేశ్వరాలయం.... దక్షిణ భారతదేశంలోనే కార్తీక మాసంలో అఖండ దీపం వెలిగిస్తున్నా శ్రీ సోమేశ్వరా లయం నియోజక వర్గ కేంద్రంలో ఉండడం ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతం. రాష్ట్ర నలుమూలల నుండి ఆలయానికి భక్తులు ప్రతిరోజూ వస్తూ ఉంటారు. పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా మారితే ప్రజలకు నీటి సౌకర్యం, పారిశుద్ధ్య సౌకర్యం, మెరుగైన వైద్య సౌకర్యం తో పాటు విలీన ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి పాలకుర్తి నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చడానికి ప్రయత్నించాలని ప్రజలు కోరుతున్నారు.

# గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - గౌడ జన హక్కుల పోరాట సమితి

పాలకుర్తి డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక): గౌడ కుల వృత్తిలో భాగంగా శుక్రవారం నాడు సాయంత్రం కళ్ళుగీస్తుండగా కాలుజారి కిందపడి తీవ్రంగా గాయాలు అయిన పూజారి సతీష్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణ సహాయం ఇచ్చి ఆదుకోవాలని గౌడ జన హక్కులపోరాట సమితి రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్ చేస్తుంది.వివరాల్లోకి వెళ్తే పాలకుర్తి మండలంలోని రాఘవపురం గ్రామంలో రోజు కులవారి వృత్తిలో భాగంగా సాయంత్రం తాడిచెట్టు ఎక్కి కళ్ళు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్రంగా గాయాలయ్యాయి పూజా సతీష్ గౌడ్ హుటాహుటిన వరంగల్ లోని హాస్పిటల్ కి తరలించామని కుటుంబ సభ్యులు చెప్పారు హాస్పిటల్ లోని వైద్యులు పక్క ఎముకలు విరిగాయని కొన్ని మాసాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు చెప్పడం జరిగింది అని కుటుంబ సభ్యులు గౌడ జన హక్కుల పోరాట సమితి ప్రతినిధులతో చెప్పడం జరిగింది హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చిన పూజరి సతీష్ గౌడును పరామర్శించడానికి వెళ్లిన గౌడ జన హక్కుల పోరాట సమితి బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు తక్షణ సహాయం వెంటనే విడుదల చేసి గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం పెండింగ్



లో ఉన్న ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం .కాటమయ్య రక్షణ కవచం గీత కార్మికులకు అందరికీ అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోని పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట స మితి రాష్ట్ర కార్యదర్శి, కమ్మగాని పరమేశ్వర్ గౌడ్ జిల్లా కార్యదర్శిలు గూడ దామోదర్ గౌడ్,జిల్లా సలహాదారులు బండి సోమయ్య గౌడ్,బుర్ర కుమార్ గౌడ్,పాలకుర్తి మండల అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న గౌడ్,మండల కార్యదర్శిలు కమ్మగాని యాకయ్య గౌడ్,పులి కొమురెల్లి గౌడ్,పూజారి నారాయణ గౌడ్ ,పూజారి కుమారస్వామి గౌడ్ ,పూజారి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:22:ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రెంజల్ మండలం కేంద్రంలో నిర్మించిన పీహెచ్‌సీ భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభిం చారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల అవసరాల ఆధారంగా ఆరోగ్య ఉప కేంద్రాలు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రులను నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే పీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని పేర్కొన్నారు. 102 అమ్మఒడి వాహనాలు కూడా ఆయా ప్రాంతాలకు సమకూరుస్తామని చెప్పారు. నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు క్యాన్సర్ చికిత్స కేంద్రాలతో పాటు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. అవసరమైన చోట ఐవీఎఫ్ సెంటర్లను కూడా నెలకొల్పుతున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఎంహెచ్‌వో రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# కూచూరులో సెమి క్రిస్మస్ వేడుకలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి 22 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం లో కూచూరు నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగల సెమీ క్రిస్మస్ వేడుకలకూ ప్రభుత్వం తరఫున క్రిస్టియన్ సోదరులకు నిధులు మంజూరు చేసింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఆ యేసు క్రీస్తు ఆశీస్సులు మన అందరిపై వుండాలని ఎలగందల సామేలు తానం సురేష్ నీరటి రామచంద్రయ్య కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాల వరకు ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు చేయాలని కోరారు. సామ్యూల్ పాస్టర్ చేతుల మీదుగా సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ నాయకులు సామెల్ చిన్న కుమారుడైన జోసెఫ్ సోదరుడు సల్మాన్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా గ్రామస్తులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండలం అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య కూతురు కాంగ్రెస్ నాయకులు సురేష్ కర్రె పెద్ద శేఖర్ కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య ఇప్పటూరు మాధవులు సురేష్ బ్యాగడి నరసింహులు రుద్రారం వెంకటయ్య టిఆర్ఎస్ నాయకులు రవీందర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రూపాయి మహా పతనం

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతనమౌతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఒక శాతం క్షీణించింది. ఇదే ఒక రికార్డు కాగా, గురువారం ఈ పతనం మరింత దిగ్భ్రాంతికర స్థాయికి చేరింది. రూపాయి విలువ 85.08కి పడిపోయింది. ఇది ఆ ముందు రోజుతో పోలిస్తే 14 పైసల తగ్గుదల. అంటే ఒక్క డాలర్‌కు బదులుగా 85 రూపాయల ఎనిమిది పైసలు చెల్లించాల్సి వస్తుందన్నమాట! రూపాయి విలువ ఈ స్థాయిలో పతనం కావడం గతంలో ఎన్నడూ లేదు. అందుకే ఈ పరిణామం ఆర్థిక నిపుణుల్లో కలకలం రేపింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా హడావిడిగా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంలో ఈ చర్యలు ఏమాత్రం సుస్థిర ఫలితాలను సాధిస్తాయో వేచి చూడాల్సిందే! రూపాయి పతనం కొంత కాలంగా కొనసాగుతూనే ఉండటమే ఈ సందేహాలకు కారణం. సెప్టెంబర్ నెల నుండి ఈ పతనం స్పష్టం గానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ. 83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయి విలువ పడిపోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితు లు నెలకొన్నాయి. ఆర్థిక నిపుణులు రకరకాల విశ్లేషణలు చేశారు. అయితే, ప్రజలను చీల్చి ఎన్నికల పబ్బాలను గడుపుకునే పనిలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అప్పట్లో ఈ విషయమే పట్టలేదు. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది.నిజానికి ఈ ఏడా ది ఆగస్టు నెలలోనే ఈ దిశలో సంకేతాలు కనిపించాయి. 'నిశితం గా గమనిస్తున్నాం. 2025 సంవత్సరం వరకు పతనం 84 రూపాయల మార్కుకు చేరకుండా చూస్తాం.' అని ఆర్‌బిఐ వర్గాలు అప్పట్లో మీడియా ప్రతినిధులకు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. కాని జరిగింది వేరు. చూస్తుండగానే అక్టోబర్‌లో 84 రూపాయలకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడిగా డోనా ల్డ్ ట్రంప్ రెండవ సారి ఎన్నికైనప్పటి నుండి రూపాయి పతనం మరింత వేగంగా కొనసాగింది. అమెరికా అధ్యక్ష ఫలితాలు వెలువడిన నవంబర్ ఆరున డాలర్‌తో పోలిస్తే భారత రూపా యి విలువ 84.23గా ఉంది. అంతర్జాతీయంగా చోటుచేసు కుంటున్న వివిధ ఇతర పరిణామాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, చమురు ధరలు పెరుగుతాయన్న అంచనాలు కూడా రూపాయి విలువ పతనానికి కారణాలుగా చెబుతున్నా రు. దాదాపుగా ప్రతి ఏడాది రూపాయిది పతనోన్ముఖమే! బలహీనమైన రూపాయి కారణంగా దిగుమతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. నిజానికి ఈ ఏడాది ఆగస్టు నెలలోనే ఈ దిశలో సంకేతాలు కనిపించాయి. 'నిశితంగా గమనిస్తున్నాం. 2025 సంవత్సరం వరకు పతనం 84 రూపాయల మార్కుకు చేరకుండా చూస్తాం.' అని ఆర్‌బిఐ వర్గాలు అప్పట్లో మీడియా ప్రతినిధులకు చెప్పినట్లు వార్తలు వచ్చాయి.మొత్తం మీద రూపాయి వేగంగా పతనం చెందడంతో ఇప్పుడు ఒక డాలర్ విలువ 85 రూపాయలకు పైగా చేరింది. దీంతో రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న విదేశీ నిల్వలు వేగంగా కరిగిపోవడం ప్రారంభమైంది. స్టాక్ మార్కెట్‌లోని విదేశీ పెట్టుబడులకు రెక్కలు వస్తున్నాయి. తమ పెట్టుబడుల విలువలు తగ్గిపోతుండటంతో విదేశీ మదుపర్లకు భారత మార్కెట్ ఆశాజనకంగా కనిపించడం లేదు. ఒక్క నవంబర్ నెలలోనే 38 బిలియన్ డాలర్లను విదేశీ పోర్టు ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) ఉపసంహరించుకున్నారు. ఈ ఉపసంహా రణ కొనసాగుతూనే ఉంది. దేశీయ మార్కెట్‌పైనా ఇది తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. కొంతకాలంగా సెన్సెక్స్ నేల చూపులు చూస్తుండటమే దీనికి నిదర్శనం.నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఎన్నిక కావడానికి దోహదం చేసిన అనేక కార ణాల్లో రూపాయి పతనం కూడా ఒకటి. 2014వ సంవత్సరం లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 62.33గా ఉండింది. మోడీ అండ్ కో దీనినే దేశ ప్రజల ముందు భూతద్దంలో చూపారు. తాము అధికారంలోకి వస్తే రూపాయిని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బలోపేతం చేస్తామని, రూపాయి కోసం విదేశాలు క్యూలు కట్టే విధంగా చేస్తామని ప్రచారం చేశారు. కానీ, జరిగింది వేరు. దాదాపుగా ప్రతి ఏడాది రూపాయిది పతనోన్ముఖమే! బలహీనమైన రూపాయి కారణంగా దిగుమ తులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. నిజానికి ఈ ఏడాది ఆగస్టు నెలలోనే ఈ దిశలో సంకేతాలు కనిపించాయి. 'నిశితంగా గమనిస్తున్నాం. 2025 సంవత్సరం వరకు పతనం 84 రూపాయల మార్కుకు చేరకుండా చూస్తాం.' అని ఆర్‌బిఐ వర్గాలు అప్పట్లో మీడియా ప్రతినిధులకు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. కాని జరిగింది వేరు.చూస్తుండగానే అక్టోబర్‌లో 84 రూపాయలకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడిగా డోనా ల్డ్ ట్రంప్ రెండవ సారి ఎన్నికైనప్పటి నుండి రూపాయి పతనం మరింత వేగంగా కొనసాగింది.అమెరికా అధ్యక్ష ఫలితాలు వెలువడిన నవంబర్ ఆరున డాలర్‌తో పోలిస్తే భారత రూపా యి విలువ 84.23గా ఉంది. అంతర్జాతీయంగా చోటుచేసు కుంటున్న వివిధ ఇతర పరిణామాలు,భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, చమురు ధరలు పెరుగుతాయన్న అంచనాలు కూడా రూపాయి విలువ పతనానికి కారణాలుగా చెబుతు న్నారు. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది. దీనికితోడు ఉపాధి అవకాశాలు కుదించుకుపో వడం, తలసరి ఆదాయం పెరగకపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పోతుండటం, జీవన ప్రమాణాలు పడిపోవడం వంటి మోడీ ప్రభుత్వ విధానాల ఫలితాలు కూడా దేశీయ ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభం వైపు నెడుతున్నాయి.

# నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు స్థలాలు అందజేయండి...

- ఆర్ఓబి నిర్మాణాల పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి
- జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ ఓఎల్ఎస్ సర్వే చేసి కేంద్రానికి నివేదించండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎంపీ అర్విండ్
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:22ఇటీవల కేంద్ర కేబినెట్ జగిత్యాల మరియు నిజామాబాద్ జిల్లాలో నవోదయల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ తో కలిసి ఈ రెండు జిల్లాల్లో నవోదయల ఏర్పాటుకు ఒక్కోచోట సుమారు 20 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.రెండు జిల్లాల్లో పలు ప్రతిపాదిత స్థలాలను ఎంపీ, సీఎంకు వివరించారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులను ఎంపీ అర్వింద్ వివరిస్తూ, మాధవ్ నగర్ ఆర్ఓబి 50-50 పద్ధతిలో మంజూరు చేయబడిందని, అడివి మామిడిపల్లి ఆర్ఓబి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మళ్ళించిందన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, దీనివల్ల పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. ఇవేగాకుండా ఇతర ఆర్వోబీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని, కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి , పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని కోరారు. జిల్లాలో ప్రతిపాదిత జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ పనులకు సంబంధించి



ఓఎల్ఎస్ సర్వే ని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి కేంద్రానికి నివేదించాలని కోరారు. జగిత్యాల పట్టణంలో కేంద్రీయ విద్యాలయం సైతం మంజూరయ్యే దశలో ఉందని,దీనికి కూడా స్థల అన్వేషణ చేయాలని సీఎంని కోరారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఎంపీ అర్వింద్ తో కలిసి జగిత్యాల పట్టణానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ముఖ్యమంత్రితో చర్చించారు. తమ విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎంపీ అర్వింద్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం,విద్య ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా....**

- ముఖ్య అతిథి గా పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరు.....
- అతి త్వరలో వైద్య శాఖ లోని ఖాళీగా ఉన్న సిబ్బంది ని భర్తీ చేస్తున్నాం....
- వైద్యులు,పారామెడికల్ సిబ్బంది ని త్వరలో భర్తీ చేస్తాం....
- నూతన సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లను నిర్మిస్తాం: రాష్ట్ర వైద్య మంత్రి.......

బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి డిసెంబర్ 22 ( తెలంగాణ పత్రిక ) రెంజల్ మండల కేంద్రంలోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. తదనంతరం రాష్ట్ర వైద్యశాఖ మంత్రి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న వైద్యులు పారా మెడికల్ సిబ్బంది నర్సింగ్ స్టాప్ కొత్తగా నియమిస్తున్నామని ప్రజలకు మెరుగైన వైద్యం విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొత్తగా సబ్ సెంటర్లు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అతి త్వరలో నిర్మిస్తామని అన్నారు. పి హెచ్ సి సెంటర్లను అప్గ్రేట్ చేస్తూ సిఎచ్ సి మారుస్తున్నామన్నారు. పేద ప్రజలు అప్పుల పాలు కాకుండా పలు జిల్లా ఆసుపత్రి లలో, ఏరియా ఆసుపత్రిలలో మెరుగైన వైద్యం ప్రజలకు అందేలా సిబ్బంది వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీమంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా పాలన అధికారి రాజీవ్ హనుమంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



అధికారి రాజశ్రీ, ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ తాహేర్ బిన్ హందన్, గ్రంథాలయం జిల్లా చైర్మన్ అంతి రెడ్డి రాజా రెడ్డి, మండల అధ్యక్షులు ముబీన్ ఖాన్, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

# .. కనీస అవసరాల కోసం దాతలు ముందుకు రావాలి..

**గంభీరావుపేట గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు)**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 22 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రతి ఆదివారం పాము కాటుకు విష పురుగులకు ఐరన్ లస్మయ్య పేరుతో నిర్వహించే కార్యక్రమాల్లో మహిళలకు మూత్రశాలలు లేనందున ఇబ్బందిగా ఉండడంతో మూత్రశాలలు నిర్మించాలని నిర్వాహకులు కోరారు కాలేజీ గ్రౌండ్ లో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు ఇక్కడికి వచ్చిన వారికి ఐరన్ లస్మయ్య నిర్వాహకులు మహిళలకు మూత్రశాలలు లేకపోవడంతో ఇబ్బందిగా ఉన్నదంటూ తెలపగా గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారధి శర్మ ( రాజు పంతులు) జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు కోసం కృషి చేస్తానని వచ్చే ఆదివారం వరకు ఈ మూత్రశాలలకు నా తోపాటు దాతల సహకారం కోసం కోరుతున్నానని ఈ మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు కృషి చేసేలా ముందుకు వస్తారని ఆశిస్తూ




మన గ్రామ అభివృద్ధియే మన జీవిత లక్ష్యం గా భావించాలని ప్రతి ఒక్కరికి పిలుపునిస్తూ వారం రోజుల్లో మూత్రశాలల నిర్మించెల కృషి చేస్తానని నిర్వాహకులకు హామీ ఇచ్చారు

# 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలి...

**ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం.డి.అబ్దుల్లా...**

జగిత్యాల జిల్లా డిసెంబర్ 22(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):భాషాపండితుల పై 2005 లో ఆనాటి ప్రభుత్వం తీసుకవచ్చిన 1/2005 ఆక్ట్ ను రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి స్కూల్ అసిస్టెంట్ హెూదా ను వర్తింపజేషి సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా అన్నారు. రాయికల్ మండల కేంద్రము లో గల జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ ను స్వగృహంలో కలిసిన సమావేశం లో యం.డి. అబ్దుల్లా మాట్లాడుతూ 24 సంవత్సరా సర్వీసు చేసుకున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరికి గెజిటెడ్ హెూదా కల్పించాలని దీని ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని అన్నారు. పదోన్నతులు రాకుండా మిగిలిపోయిన సుమారుగా 650 మంది భాషాపండితులకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. 1927 ఏర్పడిన రాష్ట్రంలోనే అత్యంత సీనియన్ ఉపాధ్యాయ సంఘమైన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు కు ప్రభుత్వ గుర్తింపు హెూదా కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశ పెట్టి ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు హిందీ పండితులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కటుకం నరేందర్, చంద సత్యనారాయణ,రాష్ట్ర ప్రతినిధి వంగపల్లి సంపత్ కుమార్, ప్రాథమిక సభ్యులు వేల్పుల స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గల్ఫ్ బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత..

మల్లాపూర్: డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మానాల అశోక్ అనే వ్యక్తి ఇటీవల దుబాయి బస్సు ప్రమాదంలో మృతిచెందగావారి కుటుంబానికి మండల బిజెపి ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస వారు 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. బిజెపి నాయకులు దొంతి సుభాష్,రుద్ర రాంప్రసాద్ ,వెూర సతీష్, బద్ది శ్రీనివాస్, మానాల శ్రీనివాస్, కిష్టయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ ఎస్సై రాజు గార్లకు ఘన సన్మానం



మల్లాపూర్: డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆదివారం మాజీ సర్పంచ్ ఎండి. జమాల్ ఆధ్వర్యంలో కాంగ్రెసు నాయకులు ఎస్సై రాజు గార్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు గారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోరగల్ల రవి, క్యాతం వెంకట్ రెడ్డి, పనాస రవి, శీలం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎం సి హెచ్ ను ప్రారంభించిన మంత్రి దామోదర...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 22జీజీహెచ్ ఆవరణలో నిర్మించిన మాత శిశు ఆరోగ్య కేంద్రం, క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్నిమంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నూడా ఛైర్మన్ కేశ వేణు, సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మేయర్ నీతూ కిరణ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎ ను విద్యా శాఖలో విలీనం చేయాలి

**సమ్మెకు టిపిటిఎఫ్ సంఘీభావం**




(తెలంగాణ పత్రి) నెల్లికుదురు డిసెంబర్ 22: కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సెస్ఎ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని టి పి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.యాకయ్య సంగ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మానుకోటలో గత 16 రోజులుగా ఎస్సెస్ఎ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు టి పి టి ఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఆదివారం సంఘీభావం ప్రకటించి,మద్దతు తెలిపింది.వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ జె రాజు,కె బిక్షపతి,జయప్రకాష్, సత్యనారాయణ ఎస్ఎస్ఎ ఉద్యోగులు మస్కపురి సుధాకర్, జె.కవిత, భాస్కర్ ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# ..నేడే లింగన్నపేటలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో మెగా మెడికల్ క్యాంప్..గంభీరావుపేట ఎస్ఐ ఎల్ శ్రీకాంత్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 22:గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజలకు లింగన్నపేట తండా సేవలాల్ జగదాంబ దేవాలయం దగ్గర జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించబడ్తున్నందున మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిష్ణాతులైన వైద్య బృందం వారిచే వైద్యం పొందగలరని ఉచిత మందులు రోగ నిర్ధారణ పరీక్షలు కార్డియోలజీ, ఆర్థోపెడిక్ జనరల్ ఫిజిసియన్ ఆప్తలమలోజిస్ట్ పీడియట్రిషియన్ మరియు గైనకాలజిస్ట్ వంటి నిపుణుల బృందం విచేస్తున్నందున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంభీరావుపేట పోలీసు వారి పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు



## కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22:కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకను అధికారికంగా ఆదివారం రోజున కలెక్టరేట్ లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వెంకటస్వామి చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారని, దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారనీ అన్నారు. వర్ధంతి వేడుకలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్యోతి, వెంకట్ రాజు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడునీ ఘనంగా సన్మానించిన జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 22:తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు చుక్కా రాజశేఖర్ రెండవసారి సిరిసిల్ల యువజన నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా చుక్క రాజశేఖర్ మాట్లాడుతూ.. అధిష్టానం కాంగ్రెస్ నాయకులు నామీద నమ్మకంతో రెండోసారి సిరిసిల్ల నియోజకవర్గం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల బాగోగులు చూసుకుంటూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని రాష్ట్ర ప్రజల అభివృద్ధిలో ప్రత్యేకంగా పాల్గొంటున్నారని అన్నారు. నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, పిట్టల భూమేష్, వెంకటస్వామి, పర్ష హనుమాడ్లు, జంగంపల్లి శేఖర్ నరసయ్య, భద్రాచలం, శ్రీనివాస్, నరేష్, నాగరాజు, వివిధ మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా స్థాయి సీఎం కప్ చదరంగ పోటీలు...

**- పోటీలను ప్రారంభించిన డివైఎస్ఓ సురేష్**

**- చదరంగా క్రీడను కెరీర్ గా ఎంచుకోవాలి**




సుల్తానాబాద్, డిసెంబర్-22 (తెలంగాణ పత్రిక): జిల్లాస్థాయి సీఎం కప్ 15 సంవత్సరాల లోపు బాల, బాలికల చదరంగా పోటీలు సుల్తానాబాద్ శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఘనంగా జరిగాయి.ఈ పోటీలను పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్,జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డాల శ్రీనివాస్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం ఆడటం వలన మెదడు చురుకుగా పనిచేస్తుందని, చెస్ ను కెరీర్ గా ఎంచుకోవాలని, విద్యార్థులు చదువులో రాణించాలంటే చెస్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిట్ రామయ్య, కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, పేట కార్యదర్శి దాసరి రమేష్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రణయ్ జావిద్ వెంకటేష్ సదయ్య ప్రణయ్ సత్యం,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సధన్ కేర్ టేకర్ శ్ర రమేష్. కుమారుడి వివాహానికి హాజరైన...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)జిల్లా ప్రతినిధి డిసెంబర్: 22రామ్ కిషన్ రావు బి.ఆర్. ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు, బీరెల్లి విజయ్ రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు రోటరీ క్లబ్ సభ్యులు.బాబు రావు, శ్రీనివాస్ రావు, తదితరులు ఈ వివాహానికి హాజరై వధూవ రులను ఆశీర్వదించారు.



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులకు పట్టా ప్యాకేజీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 22)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక నీలోజిపల్లి మాన్వాడ వరదవెల్లి గ్రామాలలో ఈరోజు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పట్టా ప్యాకేజీ కోసం దరఖాస్తులనురాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది దరఖాస్తు సేకరణ లో బాగంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లో చాలామందికి పట్టా ప్యాకేజీ రాలేదు అనే ఉద్దేశంతో ఈ దరఖాస్తుల తీసుకోవడం జరుగుతుంది . 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకులకు పట్ట ప్యాకేజీ ఇప్పించలనే ఉద్దేశంతో అలాగే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అనే ఉద్దేశంతో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, మంత్రుల దృష్టికి తీసుకెల్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించారు జరుగుతుంది.



పట్టా వచ్చి ప్యాకేజీ రాకపోయినా ప్యాకేజీ వచ్చి పట్టా రాకపోయినా గెజిట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టా ప్యాకేజీ తో పాటు ఇందిరమ్మ ఇల్లు ను ఇప్పించడం కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడు కూస రవీందర్ అన్నారు .

## పల్లెల్లో ఆర్టీసీ బస్సులు లేక చాలా ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక ఆటోలపై ఆధారపడి ప్రయాణాలు

గంగాధర తెలంగాణ పత్రిక డిసెంబర్ 22:గంగాధర మండలం గర్షకుర్తి గ్రామం లో ఆర్టీసీ బస్సు సేవలు శూన్యం గంగాధర మండలంలోని అతిపెద్ద గ్రామం గర్శకుర్తి 12 వేల జనాభా ఉన్న గ్రామంలో ఆర్టీసీ గంటలకు కరీంనగర్ నుండి గర్శకుర్తి వచ్చి మళ్లీ వేములవాడ వెళ్లే బస్సు ద్వారా వేములవాడ దేవస్థానంకు , చిన్న, చిటికే వ్యాపారులకు బీదవారికి చాలా అనుకూలంగా ఉండేది.ఈ బస్సు లేకపోవడం వల్ల ఆటో కిరాయి 300 నుండి 500 రూపాయల వరకు కిరాయితో బీద ప్రజలు వెళ్తున్నారు. కరీంనగర్ లేక వేములవాడ వెళ్లే గ్రామ ప్రజలు చాలా బాధకరమైన విషయంగా గుర్తిస్తున్నారు.గర్షకుర్తి, ఆచంపల్లి, చిన్నచంపల్లి , రంగారావుపల్లి ,ఉప్పర మల్యాల, తాడిజెర్రి, విలాసాగర్



బస్సు లేక చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్న ప్రజలు గత 20 సంవత్సరాలు నుండి నడిచిన బస్సు , సంవత్సరము నుండి నడవడం లేదు అంటు వాపోతున్నారు. గర్షకుర్తి గ్రామంలో ఉదయం 5 గంటలకు బయల్దేరి ఆరు గంటలకు కరీంనగ ర్ లో ఉండే బస్సు ఆ బస్సు నడవడం వల్ల రైతులకు కూరగాయలు ఎగుమతికి దిగుమతికి చాలా ఉపయోగకరంగా ఉండెను, సామాన్యులకు కుటీర పరిశ్రమ వ్యక్తులకు ఉదయాన్నే బస్సు ఉండడంవల్ల చాలామందికి ఉపయోగకరంగా ఉండేది. తిరిగి ఆరు ఈ గ్రామాలకు చాలా ఉపయోగకరంగా ఉన్న బస్సు ఇప్పుడు రాకపోవడం చాలా ఇబ్బందిగా ఉందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కరీం నగర్ నుండి రాత్రి 9 గంటలకు బయలుదేరి గర్శకుర్తి గ్రామంలో నైట్ అవుటు చేసి ఉదయాన్నే 5 గంటలకు వెళ్లే బస్సు వల్ల ప్రజలకుచాలా లాభసాటిగా ,అనుకూలంగా ఉంటుంది కావున కరీంనగర్ ఆర్టీసీ అర్ఎం లేదా డీఎం దృష్టిలో పెట్టుకుని బీద ప్రజలకు ఉపయోగపడేల చూడాలని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## శ్రీ వెంకటేశ్వర డయగ్నోస్టిక్ సెంటర్ (క్లీనోవా ల్యాబ్) ఆధ్వర్యంలో సిద్దిపేట అంకుర పిల్లల ఆసుపత్రి వారు ముస్తాబాద్ లో క్యాంప్

### డాక్టర్ నిహార్ గోపాల్ పురం

ముస్తాబాద్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం రోజున సిద్దిపేట కు సంబంధించిన శ్రీ అంకుర పిల్లల ఆసుపత్రి వారు ముస్తాబాద్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర శ్రీ వేంకటేశ్వర డయగ్నోస్టిక్ సెంటర్ (క్లీనోవా ల్యాబ్) లో నవజాతి శిశువు నుండి 8 సంవత్సరాల లోపు పిల్లలను ఉచితగా చూడం జరిగింది. అలాగే ఉచితంగా మందులు ఇస్తున్నట్లు డాక్టర్ నిహార్ గోపాలపురం తెలిపారు. అలాగే ఈ క్యాంప్ లో 125 మంది పిల్లలను పరిశీలించి వారికి జ్వరం, దగ్గు , జలుబు , వంటి సమస్యలను ఉన్నాయేమో అని చూసి వారికి సంబంధించిన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహార్ గోపాలపురం , వరద సంతోష్, రమేష్, రణదీప్, స్టాఫ్ శిరీష, ముసరత్, కృతిక , ల్యాబ్ ఎస్.అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన రాష్ట్రస్థాయి యోగా పోటీలు






(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 22: మానుకోట జిల్లా నెల్లికుదురు మండలకేంద్రం జడ్పిహెచ్ఎస్ లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి 68వ,ఎస్జీఎఫ్ యోగ పోటీలు ముగిశాయి. రాష్ట్ర పరిశీలకులు తోట సురేష్, గేమ్స్ స్టేట్ సెక్రటరీ చెడుపల్లి ఐలయ్యల ఆధ్వర్యంలో ఉత్సాహంగా పోటీలు నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి140 మంది పాల్గొని యోగాసనాలు,ప్రాణాయామం చేశారు. అనంతరం విభాగాల వారీగా విజేత లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ,కొప్పుల శంకర్, ప్రవీణ్, సునీత తదితరులు,పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో కాకర్జాల మహేష్ మినరల్స్ కంపెనీ కార్మికుడు

### గ్రామస్తుల ఆమోదం లేనిదే కంపెనీ స్థాపన. భద్రతా ప్రమాణాలు పాటించని కంపెనీ.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 22 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం పరిధిలోని కాకర్ జాల గ్రామ సమీపంలో గల మహేష్ మినరల్స్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుడు ముడి పదార్థాల సంచులు మీద పడటంతో తలకు తీవ్ర గాయాలపాలై ప్రాణాలతో కొట్టుమిట్టాడు తున్న సంఘటన కాకరజాల గ్రామ పరిధిలో చోటుచేసుకుందిమహ బూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కాకరజాల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామ పరిధిలోని మహేష్ మినరల్స్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్న కాకర జాల గ్రామానికి చెందిన కావలి కృష్ణయ్య వయస్సు దాదాపు 40 సంవత్స రాలు ఇలాంటి అనుమతులు లేకుండా భద్రతా ప్రమాణాలు పాటించకుండా కాకర్జాల మనోజ్ మినరల్స్ కంపెనీలో కార్మికుల చేత పనులు చేయిస్తున్నారని తెలిసింది.దినసరి కూలిగా వెళుతున్న కార్మికుడి పై సిమెంట్ సంచులు మీదపడి తలకు తీవ్ర గాయాలయి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతు న్నారు.



ఈ సంఘటనను గమనించిన తోటి కార్మికులు అంబులెన్స్ కు ఫోన్ చేయగా గాయాల పాలైన వ్యక్తిని మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు.

## సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెదీక్షకు బిజెపి సంఘీభావం



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్: 22:ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుదినేష్ పటేల్ కులచారి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి. ఇచ్చిన హామీలను నెరవేర్చి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలని, వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.\nవిద్యాశాఖలో పాఠశాల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమగ్ర శిక్షలో వివిధ హోదాల్లో కీలక భూమిక పోషిస్తున్న ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలి.\nసమగ్రశిక్ష ఉద్యోగులు చాలీచాలని జీతాలతో జీవితం గడుపుతున్నారు. వీళ్ళు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరంగా ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లుపెట్టి ఆమోదించాలి.లి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లు నెర వేరే వరకు వారికి అండగా నిలుస్తాం.

## మహేష్ గౌడ్ కు కళాకారులు పాలాభిషేకం..




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 22: నిజమైన ఉద్యమ కళాకారులను గుర్తించి ఉద్యోగాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శనివారం శాసనమండలిలో ప్రకటించడం పట్ల ఆయనతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల కు జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకటేష్ మాట్లాడుతూ నిజమైన ఉద్యమ కళాకారుల పట్ల మహేష్ గౌడ్ మాట్లాడడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు చేదాసు రమేష్,వెంకటరావు, ఇనుగుర్తి మండల నాయకులు పసునూరి జంపయ్య, చిట్టబోయిన యాకయ్య,గాడుదల వీరయ్య,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.


## గడ్డం వెంకట్ స్వామి ( కాక)10 వ వర్ధంతి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు..**



హుజురాబాద్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కాకా పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 10 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని, రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి,గోలి కిరణ్ పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా నాగ నాయక్



మఠంపల్లి, డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండా గ్రామ గిరిజన రైతులకు వేములూరి ప్రాజెక్టు కాలువ ద్వారా నీళ్లు రాకుండా నాసు అడ్డుపడడంతో రైతుల పొలాలకు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఇబ్బందులను గమనించిన మంచ్య తండా కాంగ్రెస్ పార్టీ నాయకులుమలోత్ నాగ నాయక్ వెంటనే స్పందించి మా గిరిజన రైతులు ఇబ్బందులు పడకూడదని తన సొంత ఖర్చులతో జెసిబి ని తెప్పించి కాలువలో ఉన్న నాసుని తీయించడం జరిగింది. తమ సమస్యపై స్పందించిన మాలోతు నాగ నాయక్ నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈయొక్క కార్యక్రమంలో మాలోతు నాగ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గిరిజన రైతులు పాల్గొన్నారు.

# పోస్ట్..అబ్బసలీ ఇక లేడు విద్యు ధ్ఘాతంతో కన్నుమూత




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 22: భారత తపాలా శాఖలో పోస్ట్ సంచిని మోస్తూ ఇ డిఎస్ఎంసి( బ్యాగ్ క్యారియర్) గా విధులు నిర్వర్తిస్తున్న మహమ్మద్ అబ్బసలి ఇకలేరు. విద్యుత్ ఘాతానికి గురై కన్నుమూశారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన అబ్బసలి(అబ్బ సాయిలు) పోస్టల్ డిపార్ట్మెంట్లో బ్యాక్ క్యారియర్గా మండలంలోని రాజుల కొత్తపల్లి,వెంకటాపురం, శ్రీరామగిరి,రావిరాల గ్రామాలకు విధులు నిర్వర్తించేవాడు. ఈ ప్రాంతమంతా సుపరిచితుడు. అందరితో మర్యాదగా ఉంటూ తలలో నాలికలా వ్యవహరించేవాడు. అకస్మాత్తుగా అస్తమయం చెందడంతో ఆయన పుట్టిన ఊరు రాజుల కొత్తపల్లి తో పాటు సంబంధిత గ్రామాలలో విషాదం అలముకుంది. స్థానికులు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం..ఆదివారం ఉదయం మహమ్మద్ అబ్బాస్ అలీ (59) తన ఇంటి ముందు రేకుల పందిరి పైన కోతులు దూకడంతో రేకులు చెదిరి పోయాయి. వాటిని సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కరెంటు వైరు కు రేకు తాకడంతో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. అబ్బసలి భార్య యాకూబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అబ్బసలికి భార్య తో పాటు ఒక కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



ఇల్లంతకుంట - డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) మండలంలోని పొత్తూరు గ్రామంలో వున్నా ప్రకృతి రిసార్ట్, శేషాద్రి పంక్షన్ హాల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి రిసార్ట్, శేషాద్రి పంక్షన్ హాల్ వ్యవస్థాపకులు పోలె శ్రీనివాస్, మాజీ జడ్పీటీసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్సీ వెంకట్



హుజురాబాద్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం వర్గంలోని హుజూరాబాద్, కమలాపూర్ జమ్మికుంట,ఇల్లందకుంట,వినవంక మండలాల పర్యటించి ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజి సర్పంచ్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య సోదరుడు బుచ్చన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్సీ వెంకట్ మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనారోగ్యానికి గల కారణా లను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు వున్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలపై అఖిలపక్షాల బ్లాక్ నిరసన

తెలంగాణ పత్రిక ఖమ్మం ఏనుకూరు (డిసెంబర్ 22) ఏన్కూర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏన్కూరులో మండల కేంద్రంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నల్ల కండువాలు బ్యాడ్జీలతో ప్రధాన కూడలి లో రహదారిపై నిరసన తెలిపారు. అక్కడ నుంచి తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన గా వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేశారు కేంద్ర మంత్రివర్గం నుంచి అమిత్ అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు అంబేద్కర్ పూర్తి హక్కులు పొందుతారని ఆయన పేరు చెప్పుకోవాలి, కోట్లది మంది దళితులు అణగారిన వర్గాల ఆత్మ గౌరవానికి పత్రిక అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, మాస్ లైన్, తేజస, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి :ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ

వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి,గీత, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. వనపర్తి ఆఫీస్ లో భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు. రేషన్ కార్డుల పై సంక్రాంతికి సన్నబియ్యం ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని ముందుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. సన్న బియ్యం మళ్ళీ కార్డులు ఉన్న వారికే ప్రయోజనం ఉంటుందని, కార్డులు లేని వారి సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే కార్డులు కలిగిన వారి కుటుంబాల్లో పిల్లలు పెరిగి పెద్దవారయ్యారని వారి పేర్లను కార్డుల్లో చేర్చాలని ఏళ్లుగా అడుగుతున్న పట్టించుకోవటం లేదన్నారు. పాత కార్డులో వారి పేర్లు చేర్చాలన్నారు .ప్రభుత్వం హామీ ఇచ్చిన మహిళకు రూ. 2500 ఇవ్వాలని, పెరిగిన మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. మహిళా ప్రయాణికులను ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు చిన్నచూపు చూస్తున్నారని, స్టేజీల్లో మహిళలు కనిపిస్తే బస్సులు ఆపడం లేదన్నారు. బస్సులో సీట్ల కొరకు అడిగితే ఉచిత ప్రయాణికులకు సీట్లు ఎందుకని ఎగతాళి చేస్తున్నారని ఇది కాదన్నారు. ఫిర్యాదు చేస్తే అటువంటి సిబ్బందిపై చర్య తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 50%



రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రస్తుతం చట్టం తెచ్చిన 33% రిజర్వేషన్లను కూడా షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు బాలికలపై హత్యాచారాలు,వేధింపులు పెరిగాయి అన్నారు. నేరాలు చేసిన వారిపై కేసు నమోదు చేసిన శిక్షలు పడటం లేదని, నేరస్తులకు చట్టాలంటే భయం ఉండటం లేదన్నారు. కేసుల్లో శిక్షలు పడే విధంగా సరైన సాక్షాధాలను పోలీసులు కోర్టులో సమర్పించాలన్నారు. మహిళలు సంఘటితంగా గ్రామ కమిటీలను నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ,జిల్లా కార్యదర్శి గీత,పట్టణ కన్వీనర్ జయమ్మ,కో కన్వీనర్లు భూమిక, శిరీష,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసినఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక దిశంబర్ 22,(ములుగు జిల్లా ప్రతినిధి )మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకుఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలోములుగుజిల్లా,ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన వెన్న శంకర్ గారికి 32500/- రూపాయలు మరియు రామన్నగూడెం గ్రామానికి చెందిన అల్లి సతీష్ కి 29000/- రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మాజీ ఎంపీటీసీ కోడి రాంగోపాల్,మాజీ సర్పంచ్ చేల వినయ్ కుమార్, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గార మహేష్, పడిదాల సారయ్య, పెద్ది రాజు కుమార్,బొల్లె ఆదినారాయణ, తోట సమ్మయ్య, అల్లి రవి తదితరులు పాల్గొన్నారు.,

# కాంట్రాక్టు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## 13 వ రోజు సమ్మెను ఉధృతం చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి 22 మహబూబ్నగర్ జిల్లా. 13వ రోజు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ కేంద్రంలో సర్వ శిక్ష అభియాన్ నిరవధిక సమ్మె కొనసాగుతుందనిఐకాస చైర్మన్ రాజీవ్ రెడ్డి మీకు సంఘీభావం తెలుపారు. వారు మాట్లాడుతూ జిల్లా సెలక్షన్ కమిటీ, రోస్టర్ కం మెరిట్ ప్రకారం మీరు అన్ని అర్హతలు ఉండీ అడుగుతున్న న్యాయమైన డిమాండ్లే మరియు అన్ని అర్హతలు ఉన్నందున మిమ్మల్ని తప్పకుండా క్రమబద్ధీకరించాలని దానికి మేము మా రాష్ట్ర నాయకులతో మాట్లాడి వెంటనే ముఖ్యమంత్రిని కలిసి మీ సమస్యలు పరిష్కారమయ్యే విధంగా మా వంతుగా కృషి చేస్తామని తెలియ చేస్తూ మీకు గత పిసిసి హెూదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండలో స్పష్టమైన హామీ ఇచ్చారని చెబుతున్నారు కనుక ఆ హామీని తప్పకుండా ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని వెంటనే మీ సమస్యలపై స్పందించి మీ రాష్ట్ర జేఏసీ నాయకులతో మాట్లాడి ఈ సమ్మెను తొందరగా విరమింపజేసి వీరికి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్ , పట్టణ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు



మహేశ్వర్ రెడ్డి టిటియు జిల్లా అధ్యక్షులు జుర్రు నారాయణ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షులు శంకర్ మహబూబ్నగర్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షులు కే శ్రీనివాసులు, కార్యదర్శి యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాజమైనొద్దీన్, కోశాధికారి ఎండి ఈక్రమ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, శంకరమ్మ, మాధవి, గీతా రాణి, గంగమ్మ, వర్ష కుమార్, శ్రీనివాసులు, నాగలక్ష్మి, సుజాత, అనసూయ, జ్ఞానేశ్వరి, మొగులయ్య ఎండి ఇంతియాజ్, వేణుగోపాల్, భాస్కర్, అన్వర్ పాషా, చెన్నయ్య, కలీం తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు ప్రపంచానిక్తై ఆదర్శం..!

## ...మన మతాన్ని ప్రేమిస్తూ.. ఇతర మతాన్ని గౌరవించాలి..!



జగిత్యాల జిల్లా డిసెంబర్ 22(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):పండుగలను గౌరవించే సంస్కృతి తెలంగాణ ప్రభుత్వానికి ఉందని, క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శవంతమైనవని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గ్రామ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని మన మతాన్ని ప్రేమిస్తూ.. ఇతర మతాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ,క్షమా గుణం,సహనం,దాతృత్వం, త్యాగం లాంటి గుణాలతో ఏసు క్రీస్తు తన జీవితం ద్వారా మానవాళికి సందేశాన్ని ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఎద్దండి దివాకర్,బత్తిని నాగరాజు, గుమ్మడి సంతోష్, జలపతి, సాగర్,భూమయ్య, పాస్టర్ అశోక్,రాజేష్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నస్పూర్ అంబేద్కర్ కాలనీ వార్డ్ కమిటీ ఎన్నిక



నస్పూర్, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక): నస్పూర్ మున్సిపాలిటీ అంబేద్కర్ కాలనీలో ఆదివారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షులుగా కొప్పర్తి రాజం, ముడుగాల శంకర్, నస్పూర్ మండల ఇన్చార్జిలుగా గద్దల బానయ్య, సుంచు శంకర్ వర్మ మాదిగ, సీనియర్ నాయకులు అటుకపురం రాయమల్లు ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో వార్డ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సలహాదారులుగా కొప్పర్తి రాజయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాడుగుల మహేష్, ఉపాధ్యక్షులు కొయ్యల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇరికిళ్ల మనోజ్, సహాయ కార్యదర్శి కొప్పర్తి శ్రావణ, సలహాదారులుగా కొప్పర్తి సురేందర్, మాడుగుల కిరణ్, ప్రచార కార్యదర్శి చిట్యాల ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు ఇరికిల్ల అక్షయ్, లింగయ్య కొయ్యల, కొప్పర్తి రవీందర్, ఆయిల్ల కుమార్, కొప్పర్తి వెంకటేష్, మాడుగుల చంద్రశేఖర్, ఈదుకోని వంశీ, శాతరాజు సిన్ను, ఆయిళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిపల్లి లచ్చయ్య మృతి

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె శంకర్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 22): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిపల్లి లచ్చయ్య, మరణించగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్యే సుంకె రవి శంకర్ మాట్లాడుతూ నాకు పెద్ద అభిమాని అతను ఎప్పుడు కలిసినా ఎమ్మెల్యే, మా ఇంటికి వచ్చి టి తాగండి అని పిలిచేవారు మంచి వ్యక్తి ఈరోజు అతను చనిపోవడం చాలా బాధాకరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అన్నారు

# కలెక్టరేట్లో అధికారికంగా జి.వెంకటస్వామి వర్ధంతి



తెలంగాణ పత్రిక దిశంబర్ 22(ములుగు జిల్లా ప్రతినిధి )కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ సూపర్ఇండెంట్ తహసిల్దార్ క్యాడర్ శ్రీనివాస్ కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. వర్ధంతి కార్యక్రమంలో కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ..ముస్తఫానగర్ లో 30 మంది రైతులకు ఉచిత వరి గంట మందులు

## ..జనసేన మండల అధ్యక్షులు బండ సురేందర్ సౌజన్యంతో..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 22) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఆదివారం రోజున ముస్తఫానగర్ గ్రామంలో వరి గంట మందులు జనసేన మండల అధ్యక్షులు బండ సురేందర్ 30 మంది తన సొంత డబ్బులతో ముఖ్య అతిథులుగా రాష్ట్ర చాయ్ దునియా డైరెక్టర్ బండ సుదర్శన్ గంభీరావుపేట మండల వార్డు నెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ చేతుల మీదగా రైతులకు కంపెనీ చేయడం జరిగింది శేరిపెల్లి సతీష్ బండ విజయ్ శివంది నాగరాజు చిలుక నందు బండ నరేష్ చెరిపెల్లి సాగర్ తదితరు పాల్గొన్నారు

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):-రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం,టీపీసీసీ సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆదివారం రోజున కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.



# అంతా మా ఇష్టం ఖబడ్దార్ !...

- ఏజెన్సీలో చట్టాలకు తుప్పు పట్టిస్తున్నారా !
- సంబంధిత అధికారులు ఉన్న లేనట్టేనా ?
- రెవెన్యూ ఫారెస్ట్ శాఖలు మండలంలో ఉన్నట్లు ! లేనట్లా ?
- పిసా చట్టాన్ని సైతం గౌరవించని స్మగ్లర్లు
- ముడుపులతో అధికారులు సైతం కొనేస్తామంటున్న వ్యాపారస్తులు
- చట్టాలన్నీ మా చుట్టాలే అన్నట్లుగా ధీమా వ్యక్తం చేస్తున్న వైనం
- అధికారులు కూడా మా వాళ్లే అంటూ అక్రమాలకు పాల్పడుతున్న వైనం
- పేదవాడికి ఒక న్యాయం బడా బాబులకు మరో న్యాయమా !
- అయ్యా జిల్లా కలెక్టర్ గారు మీరన్న స్పందించండి. గ్రామస్తులు




అశ్వారావుపేట డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పరిధిలోని ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో కొందరు కలప వ్యాపారస్తులు 1/70 యాక్టును సైతం తూట్లు పొడుస్తున్నారు గ్రామాలలో ఉన్న పిసా చట్టం సభ్యులను సైతం లెక్కచేయకుండా నచ్చిన రీతిలో కలప వ్యాపారాలు కొనసాగిస్తున్న పట్టించుకున్న నాథుడు కరువయ్యాడు. యదేచ్ఛగా గత 15 రోజుల నుండి భారీ వాహనాలలో తెలంగాణ నుండి ఆంధ్ర ప్రాంతానికి భారీగా కలప రవాణా జరుపుతూ అధికారులకు సైతం సవాళ్లు విసురుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవని తేటతెల్లమవుతుంది నిజానికి కలప స్మగ్లర్లు అధికారులను ముడుపులతో కొనేస్తున్నామంటూ ధీమాగా చెప్పటం కొసమెరుపు ఏజెన్సీలో చట్టాలు మా చుట్టాలని దేమా వ్యక్తం చేస్తున్న పట్టించుకోవాల్సిన రెవెన్యూ ఫారెస్ట్ కనిపించిన స్పందించకపోవడం మండలంలో ఓ చర్చిగా కొనసాగుతుంది పేదోడు ఇంటికి అవసరాల కోసం సొంత పొలంలోనైనా ఏదైనా ఓ చెట్టును నరకాలంటే అనుమతులు తప్పనిసరి అని ఫారెస్ట్ అధికారులు పదేపదే సంఘటనా స్థలానికి వెళ్లి అమాయకులను వేధించిన సంఘటనలు లేకపోలేదు నిజానికి సొంత భూమిలో ఏదైనా ఒక వృక్షం గాని ఉన్న వాటిని నరకాలి అన్న ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని వినాయకపురం గ్రామం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమే ఇటువంటి ప్రాంతంలో గత రెండు నెలల నుండి వ్యవసాయం పేరుతో మామిడి జీడి మామిడి వంటి వృక్షాలను నరికించి ఆంధ్ర వంట చెరుకు ఉపయోగిస్తున్నారు ఇటువంటి ముందుగా రెవెన్యూ శాఖ అనుమతులు తప్పనిసరి తరలించే సమయాన ఫారెస్ట్ అనుమతులు కూడా తప్పనిసరి కానీ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలతో కొందరు భారీ వాహనాలతో అశ్వరావుపేట పట్టణం నుండి యదేచుగా ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన జీలుగుమిల్లి నుండి జంగారెడ్డిగూడెం కొయ్యలగూడెం రాజమండ్రి వంటి ప్రాంతాలకు జీడి మామిడి మామిడి వంటి వృక్షాలను తరలిస్తున్న అధికారులకు కనిపించిన అంటి అంటున్నట్లుగా ముట్టిముట్టినట్లుగా కనిపించిన కనిపించని నట్లుగా నడుచుకుంటూ గ్రామంలో అవినీతి మాయమంటూ ప్రచారాలు జోరుగా ప్రచారం జరుగుతున్నాయి ఇటువంటి వాటిని అరికట్టే పరిస్థితి లేదని సామాన్యుడికి ఒక న్యాయం బడా బాబులకు న్యాయం అంటూ అధికారులను సైతం ప్రశ్నించే స్థాయికి చేరుకుంటున్నారు జిల్లా కలెక్టర్ గారైన స్పందించాలంటూ



గ్రామస్తులు కోరుకుంటున్నారు ఇటి విషయంపై ఫారెస్ట్ డిఎఫ్ఓ మురళిని చరవాణి ద్వారా వివరణ కోరగా ఇటువంటి విషయాలు మా దృష్టికి రాలేదని తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని ఫారెస్ట్ కి సంబంధించిన విషయమా లేక రెవెన్యూ కి సంబంధించిన విషయమా తెలియజేస్తామని తెలపడం జరిగింది

## అమెరికాలో అనుమానాస్పద స్థితిలో తెలుగు విద్యార్థి మృతి





### - కుటుంబ సభ్యులను పరమర్శి%శీ%చ్చిన వొడితల ప్రణవ్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( డిసెంబర్ 22)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరధిలోని మాదన్నపేట గ్రామానికి చెందిన బండి రాజయ్య కుమారుడు బండి వంశీ గత సంవత్సరం ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఎమ్మెన్ చదివేందుకు వెళ్ళాడు. కాంకోర్డియా సెయింట్పాల్విశ్వవిద్యాలయంమాగ్నోలియా ట్రైల్ ఈడెన్ ప్రేరీ, ఆప్ట్ 206, మిన్నెసోటా లో ఉంటున్నాడు.అమెరికా వెళ్ళిన వంశీ శనివారం రోజున రాత్రి తాను ఉంటున్న అపార్ట్మెంట్ కింద సెల్లార్లో కారు లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.ఇట్టి విషయం ఆదివారం వారితల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జివొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి కుటుంబ సభ్యులను పరమర్శి%శీ%చారు.ప్రభుత్వపరంగా తొందరగా మృతదేహం అమెరికా నుండి రప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని మృతిని కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో డా,, మౌటం కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## యువతకి ఆదర్శంగా మధుకర్ గౌడ్...

### -రాఘవాపురం వాసికి వరసగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు.



పాలకుర్తి డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం లోని రాఘవాపురం గ్రామానికి చెందిన యవకుడు జన్మనిచ్చిన తల్లితండ్రులకు పేరు ప్రతిష్టలు తెచ్చేపెట్టాడు.వరసగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచాడు.2019 నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన వెంటనే 2020 ఏ.ఆర్ కానిస్టేబుల్.2023 ఫైర్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్. గ్రూప్ 4 లో 2024 జే.ఆర్ అసిస్టెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్.ఇలా మూడు ప్రభుత్వ ఉద్యోగాలను తన ప్రతిభతో తన ఖాతాలో వేసుకొని గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవడమేకకుండా యూవతకు ఆదర్శంగా నిలిచాడు.

## అండర్ -19 ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్ ప్రారంభించిన-ఎమ్మెల్యే





### - మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం
### - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 22:మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం ఐఎంఏ కార్యాలయం నందు డైమండ్ చెస్ అకాడమి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -19 ఉమ్మడి నల్గొండ జిల్లా చెస్ టోర్నమెంట్ ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నిర్వాహకులతో కలసి చెస్ ఆడారు..అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలు చెస్ క్రీడలు ఆడటం వలన పిల్లల మేధస్తు మెరుగుపడటంతో పాటు మానసికంగా బలంగా తయారు అవుతారు అన్నారు.చెస్ క్రీడలు నిత్యం ఆడుతుండటం వలన చదరంగంలోని ఆటుపోట్లనే కాదు జీవితంలో వచ్చే ఆటుపోట్లను కూడా తట్టుకునేలా ప్రణాళికలు రూపొందించే మేధస్తూ కూడా పెంపొందుతుంది అని అన్నారు.ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించాలి అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు.అని అన్నారు.పిల్లలను ప్రోత్సహిస్తున్న వారి తల్లితండ్రులను అభినందించారు. అలాగే నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారుని అభినందించిన కలెక్టర్-ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 22: నల్లగొండ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సి ఎం కప్ పోటీలలో భాగంగా నల్గొండలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ బాలుర జూనియర్ విభాగంలో జిల్లాకు చెందిన దాసరి జయశీల్ కుమార్ 105 కిలోల కేటగిరీలో జిల్లాలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పట్ల ఆమె దాసరి జయసీల్ కుమార్ ను అభినందించారు.ఆదివారం ఆమె తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో సాధించిన మెడల్ ను జయాశీల్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జయాశీల్ కుమార్ ను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో సైతం ప్రతిభ కనబర్చి జిల్లా కు పేరు



తీసుకురావాలని అన్నారు.జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సిరెడ్డి, చీఫ్ సెలెక్టర్ అష్రఫ్, కలెక్టర్ సి సి ప్రసాద్,తదితరులు ఉన్నారు.


## నల్ల బెల్లం, పట్టిక, సారాయి వాహనాన్ని స్వాధీనం చేసుకున్న తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ అధికారులు

తుంగతుర్తి : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 22నల్గొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం నల్గొండ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో ఈరోజు తెల్లవారుజామున సూర్యాపేట జిల్లాలో తిరుమలగిరి మండలం వెలిశాల ఎక్స్ రోడ్ గ్రామ శివారులో తుంగతుర్తి ఎక్సైజ్ పోలీసులు సూర్యాపేట జిల్లా టాస్క్ ఫోర్సు బృందంతో కలిసి సంయుక్తంగా వాహనాల తనిఖీ నిర్వహించినారు.ఈ తనిఖీలలో భాగంగా 1) (30,000) కిలోల నల్లబెల్లం 2) (100) కిలోల పటిక 3) (20) లీటర్ల నాటు సారాయి 4) ఏం.ఎచ్26సి. ఎచ్0075 నెంబర్ గల లారీ వాహనాన్ని స్వాధీన పరుచుకున్నారు. అట్టి లారీ లో ఉన్న గంగారం అనే ఒక వ్యక్తిని అరెస్టు చేసినారు.ఏ2, ఏ3, లైన తమన వినీత్ , షైక్ ఫరూక్ పరారీలో ఉన్నట్లుగా తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత తెలిపినారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్సు సీఐ మల్లయ్య , ఎక్సైజ్ ఎస్సైలు మూర్తి , రామకృష్ణ మరియు కానిస్టేబుల్ లు ఆంజనేయులు , కొండల్, ఇబ్రహీం,శ్రీకాంత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






## నూతన అధ్యక్షురాలు ఏకగ్రీవంగా ఎన్నిక...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 222025 సంవత్సరానికి గానూజూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జేసిఐ) ఇందూర్ నూతన అధ్యక్షురాలిగా గౌతమి పెందోటి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన జేసిఐ ఎన్నికల సమావేశంలోక్లబ్ ప్రతినిధులు గౌతమిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదే విధంగా కార్యదర్శిగాజైపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు గౌతమి మాట్లాడుతూసమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేస్తామని చెప్పారు.ముఖ్యంగా యువతకు విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని



పేదల కోసం సేవా కార్యక్రమాలు చేస్తామని ఆమె వివరించారు. త్వరలోనే పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఎన్నికల సమావేశంలో జేసిఐ ఇందూర్ పూర్వాధ్యక్షులు బంగారి వీరబ్రహ్మం, వెంకటరమణ గౌడ్, విజయానంద్, లావణ్య, చంద్రశేఖర్, యాదేశ్ గౌడ్, సభ్యులు స్వరూప్ కుమార్,జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ గురుకుల విద్యార్థిని మృతి

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి జహీరాబాద్ మండలం బుచినేపల్లి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని మృతి చెందారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాదియా(14) రాత్రి భోజనం చేసిన తరువాత తన రూంకు వెళ్తూ రైలింగ్ నుంచి జారిపడింది. దీంతో గాయపడ్డ బాలికను సిబ్బంది హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాదియా ఇవాళ మృతి చెందడంతో విషాదం నెలకొంది

## శ్రీ.రేణుక ఎల్లమ్మ గార్డెన్ లోని వివాహ వేడుకలో పాల్గొన్న టైగర్ పురం సంతోష్ కుమార్



తుంగతుర్తి: ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 22నార్కట్ పల్లి:మునుగోడు మండల కేంద్రంలోని సింగారం గ్రామానికి చెందిన ఉప్పునూతల చిన్న వెంకన్న యాదవ్ కుమార్తె నార్కట్ పల్లి లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ గార్డెన్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న పవర్ ఆఫ్ యూట్యూబ్ లో న్యూస్ చానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు పులిజాల రమేష్,పులిజల యుగేందర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు జిల్లాస్థాయిలో...



**- కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్న.**
**- వలిగొండ మండలం మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 22.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ. గాంధీ విజ్ఞాన ప్రతిష్టన్. జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సమక్షంలో వలిగొండ మండలం మాజీ జెడ్పిటిసి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాటికి పద్మ అనంతరెడ్డి కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. భువనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు.రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీసభ్యులు కోదండరాం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి. పానుమట్టి పావని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్లవెంకటేశం.. కవి రచయిత పులిగిల్ల వాస్తవ్యులు.వాకిటి రాంరెడ్డి. వేణు రెడ్డి. భవాని రెడ్డి.మరియు జిల్లా అధికారులు కలెక్టర్ హనుమంతరావు.అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు.జిల్లాల నుండి మరియు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులు. గాంధీ వేషధారణీ లో చిన్నారులు పాల్గొన్నారు.

## లింగాపూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తొగుట, డిసెంబర్ 22, (తెలంగాణ పత్రిక): మండలంలోని లింగాపూర్ లో ఆదివారం 21సంవత్సరాల సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంని పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్నారు. 2002-2003 సంవత్సరం సంబంధిత ఏడో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నేటి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువర్యులను కొనియాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 21 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా ప్రతినిత్యం ఈ స్నేహం పూర్వ సమ్మేళనం ప్రతినిత్యం ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

## ఎ.ఇ తాటి రాములు సేవలు మరువలేనివి

**-రాములు సంస్మరణ సభలో డీ.ఇ**

పాలకుర్తి డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక (:పాలకుర్తి సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన సంస్మరణ సభలొ ఎన్.పీ.డీ.సీ.ఎల్ డివిజన్ ఇంజినీర్ రాంబాబు మాట్లాడుతూ కీ.శే.తాటి రాములు సేవలు మరువలేనివని ఎవరు తీర్చని తీరని లోటు అనీ ఒక గొప్ప ఇంజినీర్ ని సంస్థ కోల్పోయినది అనీ అన్నారు .పాలకుర్తి సబ్ డివిజన్ కార్యాలయంలొ జరిగిన ఈ సమావేశంలో శ్రీనివాస్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్ రణధీర్, రామకృష్ణ రాకేష్ సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్స్పెక్టర్స్ మహేందర్ రెడ్డి రంజిత్ లైన్మెన్స్ రమేష్ రాజలింగం వెంకటేశ్వర్లు రంజిత్ బాలోజీ అసిస్టెంట్ లైన్మెన్స్ రామకృష్ణ శ్రీను సునీల్ బాలు నర్సింహా మహేష్ బిక్షపతి తదితరులు పాలుగోన్నారు.

# సంచలనం సృష్టించిన దారి దోపిడి కేసును ఛేదించిన పోలీసులు

**- కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన పెబ్బేర్ ఎస్సై,హరి ప్రసాద్ రెడ్డి పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్**
**- ప్రత్యేక పోలీసు బృందాలను అభినందించిన ఐజి,ఎస్పీ**





వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లాలో ఆదివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన మల్టీజోన్ ఐజి.సత్యనారాయణ, ఐపిఎస్,జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేషనల్ హైవే 44దారి దోపిడీ సంఘటనను సవాలుగా తీసుకున్న వనపర్తి జిల్లా పోలీసులు 2 రోజులలో ఛేదించి శభాష్ అనిపించుకొన్నారు.పిర్యాదుదారురాలు ఆమె కుటుంబ సభ్యులు ఎనిమిది మందితో కలిసి తేదీ 13-12-2024 మారుతి ఏరిటీగా కారులో మధ్యాహ్నం తమ గ్రామం నుండి బయలుదేరి,తిరుపతి,అరుణాచలం తీర్థయాత్రలు ముగించుకొని తిరుగు ప్రయాణంలో తేది:18-12-2024 రోజు వేకువజామున 2 గం. సమయంలో వీడ్ల వస్తునందున, పెబ్బేర్ గ్రామ శివారులోని %చీస%-44 రోడ్ పై వాహనములు నిలుపుస్థలంలో తమ వాహనాన్ని నిలిపి,నిద్రపోగా, ఉదయం 02:50 గంటల సమయంలో,గుర్తుతెలియని కొందరు వ్యక్తులు వారి కారుపై రాళ్ళతో దాడిచేసి,అర్ధాలను పగులగొట్టి, వారిని రక్తగాయాలు అయ్యేలా రాళ్ళతో కొట్టి, భయభ్రాంతులకు గురిచేసి, మహిళల మెడలలోని బంగారు పుస్తెలతాళ్లను,నల్లపూసల గొలుసులను దోపిడీ చేశారు. అంతేకాక కారుకు ఉన్న తాళములు కూడా లాక్కుని పారిపోతుంటే, తాళముల గురించి వారి వెంటపడగా, వారిపై దాడి చెసి అక్కడి నుండి పారిపోయారు. దాడి చేసినవారిలో చెరుకు రవాణా ట్రాక్టర్ల డ్రైవర్లుగా ఉన్న మరో ఇద్దరు ఏమీ ఎరగనట్టు చెరుకు ట్రాక్టర్లను తీసుకొని పారిపోవడం జరిగింది సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఘటనా స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి,బాధితులను పరామర్శించి,కేసును చెడించడానికి వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి.నేరస్తులను పట్టుకోవడానికి వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్,ఐపిఎస్ పర్యవేక్షణలో,డిఎస్పీ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి,టెక్నికల్ (ఐటి సెల్) టీం, క్లూస్ టీంలతో టెక్నాలజి ఆధారంగా,తేది 21-12-2024 నాడు నిందితులలో నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు తాము చేసిన నేరమును ఒప్పుకున్నారు.

### నేరం చేసిన తీరు...

మొత్తం ఆరుగురు నేరస్తులు కలిసి, ముందే వేసుకున్న పథకం ప్రకారం బద్రి గజానన్ పింపలే, సయ్యద్ ఫిరోజ్ మెహతాబ్ ఇద్దరు చెరుకు ట్రాక్టర్లను తీసుకొని వచ్చి హైవే %చీస%-44 పై పెబ్బేర్ శివారులో గల పార్కింగ్ స్థలంలో పెట్టుకొని, మిగిలిన నలుగురు రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చి పక్కనే గల పొలాలలో వేచి ఉండి సరైన అవకాశం కోసం చూస్తుండగా, ముందు రెండు కార్లు రాగ అందులో మగవాళ్ళు ఉండి వాళ్ళు నిద్రించకపోవడంతో అవకాశం దొరకలేదు. తర్వాత ఒక కార్లో ఆడవాళ్లు ఉండి



అందరూ పడుకోవడంతో మొదట పైన ఉన్న లగేజ్ బ్యాగ్ లను కిందకు తీసి పక్కన పొలాలలో చెక్ చేయగా,అందులో ఏమి దొరకక పోవడంతో అందరు కలిసి కార్లో ఉన్న ఆడవాళ్ళ దగ్గర ఉన్న బంగారాన్ని దోపిడీ చేయాలని అనుకొని అందరు ఒకేసారి కార్ పై అన్ని వైపుల నుండి రాళ్ళతో, కట్టెలతో దాడి చేసి కారు అద్దాలను పగలగొట్టి, వారికి రక్తగాయాలయ్యేలా కొట్టి, భయభ్రాంతులకు గురిచేసి, ఆడవాళ్ళ దగ్గర మెడల్లో ఉన్న బంగారు గొలుసులను లాక్కోవడం జరిగింది. డ్రైవర్ మెడలో ఉన్న బంగారు గొలుసును, కారు తాళాన్ని లాక్కొని పారిపోతుండగా, అతను తాళాలకోసం వెంటపడగా అతనివి అందరు కలిసి కట్టెలతో, రాళ్ళతో కొట్టి పారిపోవడం జరిగింది.

### నిందితుల వివరాలు...

%ూు%1: బద్రి గజానన్ పింపాలే, %ూ/శీ%. గజానన పింపాలే, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: %ూు% (ఆదివాసి), %ూషెవ%: డ్రైవర్, %=/శీ%. టెంభపురి, ఔరంగాబాద్, గంగాపూర్, మహారాష్ట్ర. %ూు%2: శ్రీరామ్ శివాజీ షిండే, %ూ/శీ%. శివాజీ షిండే, వయస్సు: 30 సంవత్సరాలు, కులం: ఆదివాసీ పార్ధి, %ూషెవ%: కూలీ, %=/ శీ%. ఘనాతాండ, పర్లి, బీడ్ జిల్లా మహారాష్ట్ర %ూు%3: సచిన్ సనతోష్ షిండే, %ూ/శీ%. సంతోష్ షిండే, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: ఆదివాసీ %ూు%(హిందుపార్ధి), %=/శీ%. చలత్‌వాడి %న% మరియు పోస్ట్, మజ్లగావ్ జిల్లా, బీడ్, మహారాష్ట్ర రాష్ట్రం%ూు%4: సయ్యద్ ఫిరోజ్ మహేతాబ్, %ూ/శీ%. మహతాబ్ సయ్యద్, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: ముస్లిం, %ూషెవ%: డ్రైవర్, %=/శీ%.లాంగావ్ పోస్ట్ వద్ద భగవాన్ నగర్, ఆనందగావ్ %ూు%, మజల్‌గావ్ జిల్లా, బీడ్, మహారాష్ట్ర రాష్ట్రం. %ూు%5: సంతోష్ పాండురంగ్ కాలే, %ూ/శీ%. పాండురంగ్ కాలే, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: ఆదివాసీ %ూు%(హిందుపార్ధి),%=/శీ%. పంప్రి %దీఖ%, బీడ్, నహారాష్ట్ర రాష్ట్రం. (పరారీలో ఉన్నారు).%ూు%6: సంజయ్ పవార్, కులం: ఆదివాసీ %ూు%(ఇందుపర్ధి), %=/శీ% పింపరిబు వద్ద, పిమ్రి %దీఖ% జిల్లా, బీడ్, మహారాష్ట్ర రాష్ట్రం. (పరారీలో ఉన్నారు )నిందితుల స్వాధీనపరచుకున్న ఆభరణాలు వివరములు20 గ్రాముల బంగారు పుస్తలతాడు-0215 గ్రాముల బంగారు చైన్ -0110 గ్రాముల బంగారు నల్ల పూసల దండ -01మొబైల్ ఫోన్ లు-03మోటర్ సైకిల్ లు-02మొత్తం స్వాధీన పరచుకున్న సొత్తు విలువ సుమారు 7,00,000/- రూపాయలు,మిగిలిన ఇద్దరు నిందితులు ఇంకా పరారీలో ఉన్నాడు. వారిని కూడా పట్టుకోవడానికి ప్రయత్నాలు. కొనసాగుతున్నాయి. కేసు సాక్ష్యాధారాలను అనుసరించి డాకాయిటి సెక్షన్ ల కేసు నమోదు చేశారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన పెబ్బేరు ఎస్సై ,హరి ప్రసాద్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుళ్లు,నరసింహ,భాస్కర్, నవీన్,గౌస్ పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో ఐజి ప్రత్యేకంగా అబినధించారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా,వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు.కొత్తకోట సీఐ, రాంబాబు,వనపర్తి సీఐ,కృష్ణ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్,నరేష్, పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి,శ్రీరంగాపూర్ ఎస్సై,రామకృష్ణ ఎస్సైలు పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# అసత్యపు పునాదులతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్

**- గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ వంటేరు ప్రతాప్ రెడ్డి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 22, (తెలంగాణ పత్రిక):అబద్ధపు అసత్యపు పునాదులతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆర్థికంగా బలహీన పరచడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సకాలంలో పెట్టుబడి సహాయం అందించపోగా ఒక్కో రైతుకు ఎకరానికి 17,500 బాకీ పడగా ఇప్పటివరకు రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయకపోగా రైతుల యొక్క నడ్డిని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ విరుస్తుందని గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ వందర్ ప్రతాపరెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రుణమాఫీని అమలు చేయడం చాతకాక రేవంత్ రెడ్డి సర్కార్ పంగనామాలు పెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తూ గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా బలోపేతమైన రైతులను అసమర్థ రేవంత్ రెడ్డి విధానాల వలన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్థికంగా దిగజారుతున్నారని వంటేరు ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూడు పంటలకు రైతు భరోసా ఇస్తామని చెప్పి ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ఒక్కసారి రైతు భరోసా ఇవ్వడానికి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అసలు రైతుకే రైతు భరోసా దిక్కు లేదని ఇంకా కౌలు రైతుకు రైతు భరోసా ఎకరానికి 12 వేల రూపాయలు ఎగ్గొట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అంతేకాకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటివరకు 500 రూపాయల బోనస్ ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పత్తి కొనుగోలు కేంద్రాలను తూతూ మంత్రంగా ప్రారంభించి వారం పది రోజులలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఎత్తివేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కారుకు దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన అసమర్థ రేవంత్ రెడ్డి నిర్ణయాల వలన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి మూర?త్వపు ఆలోచన వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ ధమాల్ అయిందని వంటే ప్రతాప్ రెడ్డి తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 11 సీజన్లలో దాదాపు 73 వేల కోట్ల రూపాయల సొమ్మును నేరుగా రైతుల ఖాతాలో అవినీతి లేకుండా జమ చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధును దేశవ్యాప్తంగా మన్నలను పొందిందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. అబద్దాలు చెప్పడంలో రేవంత్ రెడ్డి దిట్ట అని మూసి కంపు కంటే అధ్వానంగా రేవంత్ రెడ్డి నోరు



తయారైందని అబద్ధాలు అసత్యాలు ప్రచారం చేయడంలో రేవంత్ రెడ్డికి అసత్య కార్ అవార్డు ఇవ్వాలని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గుడుస్తున్న ఒక్క హామీనీ కూడా అమలు చేయలేదని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ఏరులై పారుతుందని, అక్రమాలు అడుగడుగున జరుగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు సెటిల్మెంట్లు చేస్తూ కంపెనీ యాజమాన్యాలను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ అంటేనే స్కీములు సాములు అవినీతి అక్రమాలు అని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి అసమర్థ సర్కార్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను, గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పూటకో మాట మాట్లాడకుండా డైవర్షన్ రాజకీయాలు చేయకుండ ప్రజల సమయం వృధా చేయకుండా గాడిదప్పిన పాలనను చేతకాకపోతే ప్రతిపక్ష పార్టీల సలహాలు సూచనలు తీసుకుని ప్రజలకు పాలన అందించాలని వంటేరు ప్రతాప్ రెడ్డి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చురకలంటించారు.

# అమిత్ షా రాజీనామా చేయాలి...

**- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవిబాబు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):భారత పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అమిత్ షా బే శరత్గా కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖకి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం, నిరసన కార్యక్రమాన్ని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ళ రవిబాబు న్యాయవాది మాట్లాడుతూ బాయ్ “అమిత్ షా జీ బరా బర్ హమారా భగవాన్ అంబేద్కర్ హే” మా భగవానుడు బాబా సాహెబ్ అంబేద్కరే, వేలాది సంవత్సరాలుగా ఏ భగవానుడు కూడా ఈ దేశ ప్రజలందరి బతుకులు మార్చలేకపోయారు, పైగా ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలని వేల సంవత్సరాలుగా అణిచివేసి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా బానిసత్వంలోకి నెట్టివేసిన చరిత్ర మీ భగవానులదని, మీ అగ్రవర్ణ సమాజానిదని, స్వతంత్ర భారతంలో కూడా ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజల బతుకులను ఏమాత్రం మార్చలేకపోయారు, బాబాసాహెబ్ అంబేద్కర్ బతికున్న కాలములో, బాబాసాహెబ్ మరణించిన తర్వాత కూడా ఈ దేశ మనువాదులకు భయం పట్టుకుందన్నారు. ఎందుకంటే అసమానత వ్యవస్థ అయిన కులం, మతం అంతరాలు కోరుకున్న మనువాద ధర్మానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు మరియు రాజ్యాంగం అడ్డుగా ఉందని, అంబేద్కర్ని అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగాన్ని నిర్మూలించాలన్న సంఘ్ పరివార్ ఆలోచనలో భాగంగానే అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తులు పరిపాలన చేయటానికి వీలులేదని వెంటనే భే శరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని తద్వారా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని అవమానపరిస్తే రాష్ట్రంలో ఉన్న అగ్రవర్ణ రాజకీయ పార్టీలు స్పందించటం లేదు అంటే వీరంతా ఒకటే అని ధర్మ సమాజ్ పార్టీ భావిస్తుందన్నారు. అంబేద్కర్ గారి ఆలోచనే దేశానికి శిరోధార్యం అని అన్నారు. ప్రపంచంలోకెల్లా అతి గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ని అవమానించడం అంటే ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలందరినీ అవమానించినట్టేనని అందుకు వెంటనే అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ తలరాతను ఈ కోట్లాది పీడిత వర్గాల ప్రజల తలరాతలను చివరికి అగ్రవర్ణాల తలరాతలను కూడా భారత రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథం ద్వారా మార్చినటువంటి ఘనుడని అన్నారు. ఈ పని చేయటానికి మీ అగ్రవర్ణాలలో ఎవరు లేరు అనే అక్కసుతో మీ అంతర కుట్ర అంతరంగ ఉన్న మీ ఓరువలేనితనం బయల్పడింది. మిస్టర్ అమిత్ షా జి ఈ దేశ ప్రజలకు మీరేంటో మీ వెనకాల ఉన్న మీ సంఘ్ పరివార్ ఏంటో భారత రాజ్యాంగం పట్ల అది నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల మీ కుట్ర బయటపడిందయి అన్నారు. వెంటనే మీ వ్యాఖ్యలని వెనక్కి తీసుకొని దేశ



ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలి లేదంటే ఏ భారత రాజ్యాంగం ద్వారా నైతే మీరు కూర్చున్న కుర్చీ ఉందో వెంటనే ఖాళీ చేసి రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీ కుట్రని దేశ ప్రజలందరికీ తెలియజేసి పూలే, అంబేద్కర్, కాన్షిరాముల స్ఫూర్తితో మీ అగ్రవర్ణ రాజకీయ పార్టీలకి రాజకీయ సమాధి చేస్తామని. ఈ దేశ మెజారిటీ ప్రజలైన అట్టడుగు వర్గాల ప్రజల బ్రతుకులు మారాలంటే వందకి 100శాతం భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయగల అట్టడుగు వర్గాల నాయకత్వమే ఈ దేశానికి శిరోధార్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిట్ల జ్యోతి,ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రాంత నాయకులు రమేష్, మెదక్ జిల్లా నాయకులు జుర్రు సుధాకర్ యాదవ్, చంద్రమౌళి యాదవ్, మహిళా నాయకురాలు లక్ష్మీ యాదవ్, మాదిగ జాగృతి సంఘం నాయకులు దయానంద్ మహారాజ్, సిద్దిపేట జిల్లా నాయకులు బాబురావు నాయకులు శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మాల మాదిగలు ఏనాడు కలిసి లేరు...



**-ఎవరు బావులు వాళ్ళవి ఎవరి బస్తి వారిది**
**-ఎవరి సొత్తు అక్కర్లేదు- మా వాటా మాకు కావాలి**
**-ఫిబ్రవరి 3న వెయ్యి గొంతుకలు-లక్ష డప్పులు**
**-రేవంత్ రెడ్డి సర్కారు మాట నిలబెట్టుకోవాలి**
**-లక్షలాదిగా తరలి.. మాదిగల సత్తా చాటాలి**
**-దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్లె సంజీవయ్య**
**-రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి డప్పోల రమేష్**

తెలంగాణ పత్రిక ఉమ్మడి పుల్కల్ మండలం డిసెంబర్ 22 ఎవరి సొత్తు మాకు అక్కర్లేదని. మా వాటా మాకు కావాలని దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జోగుపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె సంజీవయ్య కార్యక్రమ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ డప్పోల్లా రమేష్ లు డిమాండ్ చేశారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 3న హైదరాబాదులో జరప తలపెట్టిన వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా ప్రదర్శన సన్నాహక సమావేశం చౌటాకుర్ మండలం తార్దన్ పల్లి చౌరస్తా వద్ద జై భారత్ రాష్ట్ర కన్వీనర్ కాశపాగా ఇమ్మయ్య అధ్యక్షతన జరిగింది దళితులంతా ఐక్యంగానే ఉన్నారని వారిని అనవసరంగా విడగొడుతున్నారంటూ జరుగుతున్న ప్రచారం ఓట్టి బూటకమని ఖండించారు గ్రామాల్లో బావులు, బస్తీలు వేర్వేరుగానే ఉన్నాయని ఏనాడు కలిసి లేరని... మాల మాదిగలకు కంచం పొత్తు.. మంచం పోత్తు లేదన్నారు స్వతంత్రం సిద్ధించి 75 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ రిజర్వేషన్లు అందని కులాలు నేటికీ ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు సామాజికంగా. ఆర్థికంగా. రాజకీయంగా అందరికీ సమన్యాయం చేసి. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. 30 ఏళ్ల దండోరా పోరాటం ఫలితంగా ఆగస్టు 1న దేశ సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు సంబంధించి చరిత్రాత్మక తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు వర్గీకరణ లేకుండా జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్రస్థాయిలో నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఫిబ్రవరి 3న వెయ్యి గొంతులు-లక్ష డప్పులు ప్రదర్శన వచ్చే ఫిబ్రవరి మూడవ తేదీన హైదరాబాదులో జరప తలపెట్టిన వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా ప్రదర్శనకు మాదిగలు లక్షలాదిగా తరలిరావాలని పల్లె సంజీవయ్య డప్పోల రమేష్ లు విజ్ఞప్తి చేశారు రాజకీయ పార్టీలు. సంఘాలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి సంకన డప్పు వేసుకొని మాదిగల సత్తా చాటాలని పిలుపునిచ్చారు కవులు కళాకారులు. విద్యావంతులు నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా జనవరి 3వ తేదీ నుండి ఫిబ్రవరి 3 వరకు నెల రోజులపాటు రథయాత్ర నిర్వహిస్తామన్నారు అనంతరం సంగారెడ్డి-నాందేడ్ అకోలా 161 జాతీయ రహదారిపై డప్పులతో ప్రదర్శన చేపట్టారు సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డిపల్లి కృష్ణంరాజు. ఏర్పుల కృష్ణ మాదిగ. నాగులపల్లి శ్రీహరి. రచయితలు సొన్నిఇలా బాలరాజు. అమృత్ బండారి. కొవ్వూరి నర్సింలు నాయకులు ఎర్రోళ్ల రమేష్. లింగం గణపతి ఏర్పుల రాజేందర్. శ్రీకాంత్ బుర్కల శివకుమార్. పాల్గొన్నారు

# వేములవాడలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



వేములవాడ డిసెంబర్ 22 తెలంగాణ దినపత్రికవేములవాడలో శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన, చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, సామూహిక అయ్యప్ప పడిపూజ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుణ్యాహవాచనం, గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి పూజ, 18 మెట్ల పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజన సంకీర్తనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రేగురి రాము గురు స్వామి మరియు గురుస్వాములు రాచర్ల కపిల్ శ్రీనివాస్, నూగురి మహేశ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# 1వ వార్డులో అభివృద్ధి పనుల కోసమై సిసి రోడ్ల నిర్మాణం

**- 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**

నర్సంపేట డిసెంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మనవి చేయునది ఏమనగా !1వ వార్డు లో అభివృద్ధి పనుల కోసమై సిసి రోడ్ల నిర్మాణం కొరకు...నీరుపెల్లి నాగరాజు ఇంటి నుండి గుంటి సురేందర్ ఇంటి వరకు..గుంటి సురేందర్ ఇంటి నుండి వంకుడోత్ తిరుపతి ఇంటి వరకు..సిసి రోడ్డు నిర్మాణం పూర్తయినది ..ఉప్పుల ఐలమ్మ ఇంటి నుండి మల్క భాస్కర్ ఇంటి వరకు సిసి రోడ్డు మరియు సాదాబోయిన రమేష్ ఇంటి నుండి చర్చి వరకు సీసీ రోడ్డు మున్సిపల్ లో తీర్మానమై ఉన్న పనులను..మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల గత ఏ ఈ తప్పుడు కొలతలు వేయడంతో ప్రజల్లో అల్లర్లకు లేవనెత్తారు..ఈరోజు అట్టి రోడ్లును రోడ్డు రోలర్ తో తొక్కించి మొన్నటి వరకు రోడ్డు వస్తదని వారందరికీ చెప్పి...ఈరోజు రోడ్డు సగం వరకు పోసి సగంలోనే ఆపడంతో వార్డు ప్రజలు కౌన్సిలర్ మరియు మునిసిపల్ అధికారులతో గొడవ పెట్టుకోవడం జరిగింది..గత మున్సిపల్ ఏ ఈ తప్పుడు కొలతల నిర్లక్ష్యంతో ప్రజల్లో గందర గోళానికి సృష్టిస్తున్నారు..కావున దయచేసి మున్సిపల్ అధికారులు మీరు చేసిన తప్పును మీరే సరిదిదు కోవాలని 1వ వార్డు మహిళా కౌన్సిలర్ గా మిమల్ని వేడుకుంటున్నాను...మరియు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి 1వ వార్డు అభివృద్ధి కోసం 1 కోటి 65 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగినది..దీనిపై పలుమార్లు పత్రిక ప్రకటనలు కూడా ఇవ్వడం జరిగిది..మరి ఈరోజు నర్సంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నచోట మా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతో వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది..పనులు జరుగుతున్నాయి..మరి 1వ వార్డుకి కూడా 1 కోటి 65 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు స్థానిక కౌన్సిలర్ గా సొంత డబ్బులతో టెండర్ వేయడం జరిగింది..అట్టి టెండర్ ను రద్దు చేసి పనులను ఆపినారు..నా టెండర్ డబ్బులు పోయినా పర్వాలేదు కానీ అభివృద్ధి పనులు ఆగకూడదు అని పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇవ్వడం జరిగింది.. మరి కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నచోటనే స ఎమ్మెల్యే పనులు చేస్తున్నారు మిగతా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఉన్నచోట పనులు ఆపినారు..కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యే కి 1వ వార్డు ప్రజలు ఓట్లు వేయలేదా అని మిమ్ములను ప్రశ్నిస్తున్నాను..1వ వార్డు మా మాజీ శాసనసభ్యులు



తెచ్చిన అభివృద్ధి పనులు ఎందుకోసం ఆపినారు మిగతా వార్డులో ఎందుకు పనులు నిర్మాణం చేస్తున్నారు..అక్కడికి ఇక్కడికి తేడా ఏమున్నది వీళ్ళు ప్రజలు కాదా వీరి ఓట్లతోనే మీరు గెలవలేదా..స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా వెంటనే పనులు ప్రారంభించాలని 1వ వార్డు కౌన్సిలర్ గా 1వ వార్డు ప్రజల తరఫున పాదాభివందనం చేస్తున్నాం.. త్వరగా పనులు ప్రారంభించండి..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 50 ఏండ్ల స్వర్ణోత్సవాలు

**- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి పట్టణం విద్యాపర్తిగా పేరు గాంచింది**
**- 1974 లో స్థాపించిన ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో మందికి విద్యా బుద్ధులు నేర్పించింది**
**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన ఉన్నంత స్థాయికి ఏదిన వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్తులో కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు.వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 50 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం స్వర్ణోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులైన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ రాష్ట్ర చైర్మన్ మాజీ జస్టిస్ దేవరాజుల నాగార్జున. తెలంగాణ ఉన్నంత విద్యా మండలి చైర్మన్ బాల్ కిష్టారెడ్డి తో కలిసి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హాజరయ్యారు. ఇదే కళాశాలలో చదివి ప్రస్తుతం ఉన్నంత స్థానానికి ఎదిగిన ఆర్ జె డి రాజేంద్ర సింగ్. గద్వాల అదునపు కలెక్టర్ లక్ష్మీనారాయణ. సహ పలువురు సహచరపూర్వ విద్యార్థులతో కలిసి



హాజరయ్యారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని కళాశాల పూర్వ విద్యార్థులు సన్మానించారు.కాలేజీలో చదువుకున్న రోజులన్నీ ఈ సందర్భంగా గుర్తు చేసుకొని ఆనందంతో మునిగి తేలేరు. అదేవిధంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి పట్టణం విద్యాపర్తిగా పేరు గాంచిందని చెప్పారు.1974 లో స్థాపించిన ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో మందికి విద్యా బుద్ధులు నేర్పించిందని ఇక్కడ చదువుకున్న వారు ఎంతో మంది ఉన్నంత స్థానంలో ఉన్నారని చెప్పారు.వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నంత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్వ కళాశాలకు వనపర్తికి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి



చేశారు. కళాశాల అభివృద్ధికి అదేవిధంగా కళాశాల్లో ఏదైనా సమస్య ఉంటే వాటిని పరిష్కరించడానికి వనపర్తి జిల్లా కలెక్టర్ గా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్ మాజీ జస్టిస్ నాగార్జున్ ప్రసంగిస్తూ పూర్వ విద్యార్థుల ను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థిగా తన వంతుగా లక్ష రూపాయలు విరాలం ఇస్తున్నానని ప్రకటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్ జె డి రాజేందర్ సింగ్. గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# మనువాదం మానవాలి మనుగడకు తీవ్రమైన ముప్పు

**- మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 22:మనువాదం మానవాలి మనుగడకు తీవ్రమైనా ముప్పు అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు.నల్గొండ మహిళా సంఘం ఆధ్వర్యంలో పికనిక్ వర్క్షాప్ జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన పీఏ పల్లి మండలం పుట్టంగండి వద్ద సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా మల్లు లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోందని,75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని మల్లు లక్ష్మి డిమాండ్ చేశారూ.అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది.అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ,తన మనువాద ధోరణిని బయటపెట్టుకున్నారాణి అన్నారు. అంబేద్కర్ పేరు ఉచ్చరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి,బిజెపి అసలు బుద్ధిని చూపించుకున్నారు.ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటన్నారు. తగుదునమ్మా అని ప్రధాని మోదీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట.అమిత్ షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బిజెపి మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ ఆర్గనైజర్ పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికి రాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదు కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్ళు జాతీయజెండాను గుర్తించలేదని అన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బిజెపి నాయకులు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటతో వెక్కిరించిన తీరుగానే బిజెపి అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి నిదర్శణమని అన్నారు. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి



ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బిజెపి గణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగుల మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటని అన్నారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనంలోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాధ జిట్టా సరోజ జిల్లా ఆఫీస్ బేరర్స్ పద్మ భూతం అరుణ,నాగమణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలు దొంగతనంలో ఓ వ్యక్తి అరెస్టు రిమైండర్ తరలింపు

**- రెండు ఆమ్లిఫైర్లు 1200 రూపాయలు నగదు రికవరీ**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, డిసెంబర్ 22,,ఎల్లారెడ్డిపేట మండలంలో పలు దొంగతనాలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమైనింగ్ తరలించడం జరిగిందని ఎస్ఐ రామాకాంత్ తెలిపారు. మండల కేంద్రం చెందిన మిరియాల్కర్ శ్రీనివాస్ 8వ నెల 21 తారీఖు నాడు ఎట్లా అంగడి బజార్లో తన కారులో ఆమ్లిఫైర్ దొంగతనంకు గురైందని ఫిర్యాదు చేశాడు. అలాగే జగిత్యాల జిల్లా కొడిమ్యాల గ్రామానికి చెందిన భక్తుల రాములు ఎనిమిదో నెల 20వ తారీఖు నాడు గొల్లపల్లి వడ్డెర కాలనీ ఆటో పార్క్ పార్కు చేసి ఉండగా అందులోని ఆమ్లిఫైర్ దొంగలించారని ఫిర్యాదు చేశాడు. అలాగే వెంకటాపూర్ గ్రామం మరాఠీ లచ్చవ్వ పదో నెల 19వ తారీఖు నాడు తన ఇంట్లో దొంగలు పడి ఒక గ్రామం బంగారము వెండి మొలతాడు వెండి బ్రాస్ లైట్లు దొంగతనానికి గురయ్యాయని ఫిర్యాదు చేసింది. పై ఫిర్యాదుదారుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో



భాగంగా ఎస్సై గొల్లపల్లి వడ్డెర కాలనీకి చెందిన ధారంగుల గంగయ్య అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకొని విచారించగా పై మూడు దొంగతనాలు చేసింది నేనే నని ఒప్పుకోవడంతో అతని రెండు ఆమ్లిఫైర్ లు 12 నగదును స్వాధీనం చేసుకొని వెండి బంగారం అమ్ముకుట్లు అమ్ముకున్నట్లు నిందితుడు తెలిపాడు.అతడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు

# మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు సంక్షేమానికి పాటుపడాలి



వేములవాడ, డిసెంబర్ 22 తెలంగాణ దినపత్రికవేములవాడ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమానికి పాటుపడాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. తమ పదవి కాలంలో మార్కెటు మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ రాజు, వైస్ ఛైర్మన్ రాకేశ్ ఉన్నారు.

# బల్దియాలో జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22: కామారెడ్డి బల్దియాలో ఇంటి దొంగలపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు చేపట్టాలని, సిపిఐ కామారెడ్డి జిల్లా కమిటీ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. కామారెడ్డి మున్సిపల్ లో జరుగుతున్న అవినీతిపై విచారణకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారుల నియమించాలని ఏఐటీయూసీ. సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వి.ఎల్ నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో అవకాతవకుల పైన చర్య తీసుకుని బాధ్యుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వాటర్ వర్క్స్ సెక్షన్ లో భార్యలు కౌన్సిలర్లు అయితే భర్తల ఆధిపత్యం కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కామారెడ్డి మున్సిపల్ పై ఒక స్పెషల్



ఆఫీసర్ నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు, సిపిఐ జిల్లా నాయకులు ఎం దేవయ్య, బత్తుల ఈశ్వర్, ఎం మల్లేష్, సాయిలు, కాసిం, రాజమణి, పుష్పలత, శ్యామల, నజీర్, లక్ష్మణ్, రాజిరెడ్డి, రాజు, భీమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు క్షీరాభిషేకం చేసిన కళాకారులూ

సూర్యాపేట,డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక ) ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు సూర్యాపేట జిల్లా కేంద్రం నందు తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పేరాల యాదగిరి సీనియర్ నాయకులు నకిరేకంటి చిరంజీవి టిపిసిసి సాంస్కృతిక సేన జిల్లా గౌరవ అధ్యక్షులు చెరుకు శైలేందర్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిదని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమ కళాకారులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పొందుపరిచి దానికి అనుగుణంగా శీతాకాల సమావేశాల్లో శాసనమండలిలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కొరకు గోసి గొంగడి ధరించి కాలు గజ్జల సవ్వడి తో గాళాలు విప్పి పాటలు పాడిన నిజమైన కళాకారులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రస్తావించడం ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపే



ప్రయత్నం చేస్తున్న కారణంగా మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా కళాకారులు ఆకారపు ఉపేందర్,మల్లెపాక లింగయ్య, బోయిల్ల వెంకటమ్మ,ములకలపల్లి సంతోష,ఉయ్యాల శివరామకృష్ణ,ఇరుగు వెంకన్న, గంట నాగలక్ష్మి,జెల్ల సువర్ణ,సారగుండ్ల శ్రీను,కంకణాల అంజి,క్రాంతి, సూరారపు మహేష్, భానోత్ శాంతి,కంచి సరిత, కొణిదల లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘనంగా సన్మానం

యాచారం డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక):-యాచారం మండల కేంద్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎన్నుకోబడిన మస్కు నరసింహ,గులాం అక్బర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జయప్రకాష్ లకి శుభాకాంక్షలు తెలియజేస్తూ యాచారం గ్రామ శాఖ శాలువాలతో పూలమాలలతో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని,ప్రజాపాలన అభివృద్ధి పథకాలను,కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్,యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్,బిసి సెల్ అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్,యాచారం గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి వెంకట్



రెడ్డి,ప్రధాన కార్యదర్శి మస్కు కోఅనిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన మల్లన్న ఉత్సవాలు

తెలంగాణ పత్రిక కామరెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22:కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి.పట్టణంలోని దేవునిపల్లిలో శనివారం ప్రారంభమైన ఉత్సవాలు రెండవ రోజు ఆదివారం ఉదయం మల్లన్న ఉత్సవాలు లో భాగంగా మల్లన్న దేవునికి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ఊరడమ్మ, నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ, పెద్దపురం మల్లయ్య, బీరప్ప స్వామి,ఎల్లమ్మ, బంగారు మైసమ్మ, పోతు లింగయ్య, కట్ట మైసమ్మ, గంగమ్మ, బుసత్తవ్వ, శివాలయం, హనుమాన్ మందిరం లలో కొబ్బరికాయలు కొట్టి మల్లన్న ఉత్సవాలు సవ్యంగా సాగాలని,ఊరంతా సుఖ శాంతులతో ఉండాలని గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు వేడుకున్నారు. సాయంత్రం పురోహితులు పత్తిరి చెట్టుకు పూజ చేసి అగ్నిగుండాలకు పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి



కమిటీ సభ్యులు. అధ్యక్షుడు గుడేల్లి గంగారాం, ఉపాధ్యక్షులు వంగ రాహుల్ కుమార్, నిట్టూ లింగారావు, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,కోశాధికారి నాగల్ల స్వామి(ధోని) సభ్యులు మీసాల నవీన్, శ్రీను, బోడొల్ల రాజేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పరుగు పందెంలో రాష్ట్ర స్థాయికి పాపిరెడ్డి గూడ పాఠశాల విద్యార్థినీలు





**-రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గ్రామీణ బాలికలు.**

**-పరుగు పందెంలో ఏకంగా ముగ్గురు అమ్మాయిల విజయయాత్ర!**

**-వాలిబాల్ లో ముగ్గురు అబ్బాయిలు. హర్షంవ్యక్తంచేస్తున్నపీడీ,పేరెంట్స్,తోటివిద్యార్థులు,ఉపాధ్యాలు.**

రంగారెడ్డి జిల్లా,డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక):గ్రామ స్థాయి నుండి ఏకంగా రాష్ట్ర స్థాయి వరకు తమ పరుగులను ఆపకుండా పరుగు పందెంలో దూసుకెళ్తున్నారు గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు.ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఏకంగా ముగ్గురు అమ్మాయిలు రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం అంటే మాములు విషయం కాదు..అమ్మాయిలతో పాటు ముగ్గురు అబ్బాయిలు కూడా వాలిబాల్ విభాగంలో ముందుకు దూసుకెళ్లడంతో ఏకంగా రాష్ట్ర స్థాయిలో మొదటపాటఉపాధ్యాయులు,పీడీ,తల్లిదండ్రులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.పీడీ తెలిపిన వివరాల ప్రకారం...సీఎం కప్-2024 క్రీడా పోటీలలో భాగంగా రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ స్టేడియంలో ఈనెల డిసెంబర్ 20,21న జరిగిన క్రీడాలలో కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బి.అక్షిత 1500 మీటర్స్(ద్వితీయ స్థానం),కే.వర్షిత 800మీటర్స్(జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం),8వ తరగతి చదువుతున్న కే.నిహారిక 600 మీటర్స్ పరుగు పందెంలో జిల్లా స్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుని ఏకంగా రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని అన్నారు.ఇక వాలీబాల్ విభాగంలో గ్రామానికి చెందిన రాజ్ కుమార్,చరణ్,నాగేష్,లు కూడా పాపిరెడ్డి గూడ జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయిలో జరిగే వాలీబాల్ టోర్నమెంట్ కు ఎంపిక కావడం జరిగిందని పీడీ(ఫిజికల్ డైరెక్టర్)ఆనంద్ బాబు మీడియాకు తెలిపారు.అమ్మాయిలు ఈ నెల 24వ తేదీ నుండి జనవరి 3/1/25 వరకు హనుమకొండలో జేఎన్ స్టేడియం,జై ఎన్ స్టేడియం వరంగల్ 26/12/24 %శీ% 1/1/25 వరకు నిర్వహించే పోటీలలో పాల్గొంటారని పీడీ తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం,పీడీ ఆనంద్ బాబు,అధ్యాపక సిబ్బంది అభినందించారు.రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు,జిల్లాకు,మండలానికి,గ్రామానికి మంచిపేరు తేవాలని ఆకాక్షించారు...

# ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోండి

**- జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం లింగం**

**- ఉద్యోగుల పిల్లల ఆటపాటలతో నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగులు**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22:
సమగ్ర శిక్ష ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మె కార్యక్రమంలో ఉద్యోగులు ఆదివారం తమ పిల్లల ఆటపాటలతో నిరసన వ్యక్తం చేశారు. నిరవధిక సమ్మెకు మద్దతుగా జిల్లాలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నీలం లింగం మాట్లాడుతు సీఎం వందరోజుల గ్యారెంటీ ఏమైందని, ఇప్పటికీ సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సేవలు పాఠశాల స్థాయిలో, కాంప్లెక్స్ స్థాయిలో, ఎం ఆర్ సి, కేజీబీవీ, డిపిఓ కార్యాలయంలో వారి సేవలు మరువలేనివని విద్య శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులు లేకుంటే ఆ లోటు ఏంటో ఏర్పడదని ఉద్యోగులు చేస్తున్న సేవకి ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు రాష్ట్రస్థాయిలో గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం మద్దతు ఉంటుందని అవసరమైతే రానున్న రోజుల్లో మీకోసం మేము కూడా నేరుగా ఉద్యమంలో



ఉంటామని,అన్ని రకాల సహాయం అందిస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఇప్పటికే విద్యా వ్యవస్థలు అన్ని సేవలు నిలిచిపోయారని, రానున్న రెండు రోజుల్లో కేజీబీవీకి తాళాలు వేసి డిఇఓ కు అందజేస్తామని ప్రభుత్వానికి ఉద్యోగులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఉద్యోగులు తమతో పాటు తమ పిల్లల్ని సైతం సమ్మెలో ఉన్నట్టు తెలిపారు. ప్రజా పాలనలో ఆడపడుచులు రోడ్లమీద ఎక్కి నిరసన కార్యక్రమాలు చేపడుతున్న న్యాయం జరిగేది ఎప్పుడు అని, ఇది నా ప్రజాపాలనని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ కేజీబీవీ నాన్ టీచింగ్ వాళ్లను సమ్మె దీక్షలో దింపుతే జరగబోయే పరిణామానికి ప్రభుత్వం దే బాధ్యతని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు సంపత్, రాములు, సంతోష్ రెడ్డి,శైలజ, కాళిదాసు , వీణ,సాయిలు లావణ్య, శ్రీను, మాధవి,యోగేష్,బన్సీలాల్, దినేష్, రాజు, రాధికా,లింగం, కృష్ణ, మాధవి ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువత గంజాయి,మాదక ద్రవ్యాల బారిన పడటం బాధాకరం.

**-ప్రతిరోజూ ధ్యానంను ఒక అలవాటుగా మార్చుకోవాలి.**

**-ధ్యానాన్ని ఎటువంటి ఫలితం ఆశించకుండా చేయాలని.**

**-గచ్చిబౌలిలో ఘనంగా తొలి ప్రపంచ ధ్యాన దినోత్సవం**

**-హాజరైన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**- సుధా దేవ్ వర్మ దంపతులు,పర్యాటక శాఖ మంత్రి,శ్రీ రామచంద్ర మిషన్ అధ్యక్షులు.**

రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక):తొలి ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలను గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు.పర్యాటక,సాంస్కృతిక శాఖ శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ సహకారంతో వేడుకలను నిర్వహించారు.గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు, పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,శ్రీ రామచంద్ర మిషన్ అధ్యక్షులు కమలేష్ డి. పటేల్ (దాజీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కమలేష్ డి. పటేల్ (దాజీ) అందరితో ధ్యానం చేయించారు..ఈ సందర్భంగా జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ..మొట్టమొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవం మన తెలంగాణలో జరుపుకోవడం మనకు గర్వకారణమని అన్నారు.ధ్యానం అనేదిదైవత్వానికి,మానవత్వానికి మధ్య ఒక అద్భుతమైన వారధని పేర్కొన్నారు.కన్హా హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ ప్రపంచానికి ధ్యానం ద్వారా పాజిటివిటీని,ఆనందాన్ని అందజేస్తుందని,ఆ సంస్థచేస్తున్నకృషినిఅభినందించారు.ప్రస్తుత సవాళ్లతో కూడిన ప్రపంచంలో మనుగడ సాగించాలంటే దృఢ చిత్తము,మానసిక ప్రశాంతతకు,ఆనందానికి ధ్యానం అత్యవసరం అని పేర్కొన్నారు ధ్యానం ద్వారా జ్ఞానవంతులు అవుతారని, తద్వారా ఆనందం పొందవచ్చని తెలిపారు.మన భారతీయ సమాజం ధ్యానం ద్వారా పరివర్తన చెందుతుందని చెప్పారు.అనంతరం కమలేష్ డి. పటేల్ (దాజీ) మాట్లాడుతూ..తన చిన్నతనంలో ధ్యానం ఎలా చేయాలో తెలిసేది కాదని,కాలానుక్రమణగా నిరంతర సాధన ద్వారా ధ్యానం నేర్చుకున్నానని అన్నారు. ధ్యానం ద్వారా ఆనందం,



హృదయంలో ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.దైవత్వం మీ హృదయంలోనే ఉందని,ధ్యానాన్ని ఎటువంటి ఫలితం ఆశించకుండా చేయాలని,ప్రతిరోజూ ధ్యానంను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఉద్బోధించారు.ధ్యానం వలన జీవ కణ స్థాయిలో, డీఎన్ఏ స్థాయిలో అద్భుతమైన మార్పులు జరుగుతాయని పలు పరిశోధనల్లో తేలిందని ఆయన చెప్పారు.మానవ జీవితంలో,సమాజంలో పెరుగుతున్న ఒత్తిళ్లు,హింస,క్షీణిస్తున్న పరస్పర సంబంధాలు వంటి ఎన్నో సమస్యలను నేటి ప్రపంచం చవిచూస్తోందని తెలిపారు.మన మనసు ప్రశాంతంగా లేనప్పుడు, మనలోనే అంతర్గత శాంతి లేనప్పుడు,నిత్య ం మానసికఒత్తిడి,ఆలోచనలతోసతమతమవుతుంటేసమాజంలోశాంతి నినెలకొల్పడంఎలాసాధ్యమవుతుందనిప్రశ్నించారు.తల్లితండ్రులను,ఉపాధ్యాయులను సమాజాన్ని,ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న సమస్య డ్రగ్స్ మహమ్మారి అని,కొంతమంది అమాయక విద్యార్థులు,యువత గంజాయి లాంటి మాదక ద్రవ్యాలబారిన పడి బంగారు భవిష్యత్ ను అంధాకారంలోకి నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీటటన్నింటికి ధ్యానం పరిష్కారం చూపుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు ఒక గంట లేదా అరగంట తమ కోసం కేటాయించుకుని,మానసిక,శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.అంతేకాకుండా ధ్వంసమైన సంస్కృతిని పునరుజ్జీవింప చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కేశవరావు,ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ,పర్యాటక శాఖ సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా,భాసాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం

వేములవాడ, డిసెంబర్ 22,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యకల పరశు రాం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ మరియు మండలాల కమిటీ నాయకులతో ముఖ్య సమావేశం , అగ్రహారం శ్రీ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు మ్యాకల పరశురాం మాట్లాడుతూ.. బీసీల హక్కుల సాధికార కోసం విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో బీసీల హక్కులు సాధించుకోవడానికి, బీసీ వర్గం అంత ఏకతాటిపైకి రావాలని అన్నారు. అదేవిధంగా జనాభా ప్రాతిపదికన బీసీలు 50 శాతం ఉన్న బీసీ జనాభా ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 27% మే రిజర్వేషన్ వర్తిస్తుంది. ఇందువల్ల బీసీలకు అన్యాయం జరుగుతున్న దోశమెత్తారు, బీసీల జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ 50% పెంచాలని అన్నారు. ఈడబ్ల్యుసి విధానం వల్ల ఎంతోమంది బీసీకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో అన్యాయం జరుగుతుందని అన్నారు. అన్ని మండలాల అధ్యక్షులకు అన్ని గ్రామాలలో కమిటీలు వేయాలని సూచించారు. యువత డ్రగ్స్ మహమ్మారి కి దూరంగా ఉండాలని విద్యార్థులను చైతన్యవంతం చేసి విద్య, ఉద్యోగ లలో రాణించాలన్నారు. నేటి యువత రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. త్వరలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ



అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పర్మిషన్ తీసుకొని జిల్లాలోని బీసీల సమరభేరి సభ నిర్వహిస్తామన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగొని గోపి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యదర్శులు ఎడ్ల నరేందర్, సిలివేని మల్లేశం, నియోజకవర్గ ఇన్చార్జి వరుణ్ తేజ చారి, మండల అధ్యక్షులు దానే తిరుపతి మీసాల మల్లేష్ పటేల్, అమరబండ ప్రసాద్, బేతి నవీన్ పెంచాల మహేష్ కీసరి శ్రీనివాస్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ ,సోషల్ మీడియా వారియర్స్ సంబు ఏలేందర్ గడ్డం నరేష్, సూర రాము శ్యామల రమేష్, సతీష్ వనపర్తి సతీష్, బొరిగే ప్రసాద్, వట్టిమల్ల రవి, జగన్, పార్వతి మధు, వేముల శ్రీనివాస్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ బల్మూరి

హుజురాబాద్ డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట సీనియర్ జర్నలిస్ట్ ఎండి నసీరుద్దీన్ కుమారుడి వివాహం జరగగా ఆదివారం జమ్మికుంట లోని ఆయన నివాసంలో నూతన వధూవరులను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాధవరావు, సుంకరి రమేష్ పర్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను ఆహ్వానించిన ఈవో...



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం కలెక్టరేట్ : జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిధిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భద్రాచలం ఆలయ ఈవోను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు.

# సేవాలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా దేవీలాల్ నాయక్ ఏకగ్రీవం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) 22/12/2024 న హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన వేదిక లో జరిగిన సేవలాల్ బంజారా సంఘం స్థాపించి 10 సంవత్సరాలు గడిచిన సందర్భంగారాష్ట్ర నలుమూలలనుండి రెండు వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర కమిటీ దేవీలాల్ నాయక్ ను సేవలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మోతిలాల్ నాయక్ గారు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి సమస్యలపై తన పోరాటం ఉంటుందని జాతి శ్రేయస్సు కోసం పాటుపడతనని బంజారా జాతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షులు గాంధీ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్పస్వామి ఆశీర్వాదంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి : దొంతి



నర్సంపేట డిసెంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో నర్సంపేట నియోజకవర్గం ప్రజలు తెలంగాణ రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. నర్సంపేట శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ మండల పూజ మహోత్సవాల్లో భాగంగా ఈరోజు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, సూర్య యాగం, వరునయాగం, అయ్యప్ప స్వామి అభిషేకం పడిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా నియోజకవర్గ ప్రజలంతా అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని పంటలు విరివిగా పండి అధిక దిగుబడి రావాలని ప్రజలంతా మానసిక ఆర్థిక అభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు అనంతరం దేవాలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవాలయ కమిటీ పడిపూజ అన్నదాన దేవాలయ నిర్మాణ దాతలు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రయివేట్ రంగంలో గిరిజన రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

**-రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి**

**-సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక) పాల్వంచ మండలం రంగాపురంలో సేవాలాల్ సేన మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రయివేట్ రంగంలో గిరిజన రిజర్వేషన్లను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు భారత రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులను పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు ఉద్యోగాల నుంచి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దూరం చేస్తుందని అన్నారు ప్రైవేటీకరణ పెరగడంతో ప్రభుత్వ ఉద్యోగాలలో భారీగా కోత జరుగుతుందని ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు గిరిజన హక్కులు ఉద్యోగాలపై దాడికి పూనుకుంటుందని ధ్వజమెత్తారు అలాగే గిరిజన భూములను అక్రమంగా గుంజుకుంటుందని దుయ్యభట్టారు వీటిపై సేవాలాల్ సేన పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు గిరిజన యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం అవుతున్నారని అన్నారు అందుకు ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల విధానాలేనని స్పష్టం చేశారు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు హక్కును కూడా తీవ్రంగా పలచన చేయడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు గిరిజన జనాభా ప్రతిపాదికగా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంట్రాక్ట్ డైలీవేజ్ క్యాజువల్ ఔట్సోర్సింగ్ ఇలా అన్ని ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రైవేట్ రంగానికి రిజర్వేషన్ విస్తరించాలని ప్రభుత్వ విభాగాలు ప్రభుత్వ రంగ సంస్థలు టీచింగ్ ఇతర అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ కిషన్ నాయక్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మానవసేవే..! మాధవసేవ..!..





**-డాక్టర్ చెప్పెల హరినాథ శర్మ**

కొండపాక, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):మాధవ సేవతో పాటు మానవసేవ కూడా ఉత్కృష్టమైనదనే లక్ష్యంతో శ్రీ విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తోందని ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ అన్నారు. కొండపాక మండలం మర్పడగ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆదివారం సిద్ధిపేట మమతా కంటి ఆసుపత్రి, శ్రీవిజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి కంటిచూపు అత్యంత ప్రధానమైందని పేర్కొంటూ అన్ని ఇంద్రియాలలో నయనమే ముఖ్యమైందన్నారు. తమ కోరిక మేరకు గ్రామంలో ఉచిత పరీక్షలు నిర్వహించిన డాక్టర్ మమతారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ మమతారెడ్డి మాట్లాడుతూ శిబిరంలో పరీక్షలు నిర్వహించిన వారిలో అర్హులైన పేదలకు ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారు మమతా కంటి ఆసుపత్రిలో సంప్రదిస్తే నామమాత్రపు ఫీజుతో శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గట్టు విఠల్, మర్యాల రవీందర్, గున్నాల మల్లేశం, స్థానిక వైద్య సహాయకులు నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో రెనె హాస్పిటల్ ఉచిత వైద్య శిభిరం

**-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ,**



తెలంగాణ పత్రిక డిసెంబర్ 22 జగిత్యాల జిల్లా ప్రతినిధిజగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద స్వామి మినీ స్టేడియంలో ఆదివారం రోజున రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. శిబిరంలో పలువురికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లత జగన్, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ స్వామి, డాక్టర్ అజయ్ కృష్ణ, నర్సింగ్ స్టాఫ్ రామ కృష్ణ, ప్రభాకర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతంరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్**



గజ్వేల్నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్య, ఉపాధి రంగాలను అభివృద్ధి చేయడానికి తమ ప్రజా ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే టీజీఎస్పీని ప్రక్షాళన చేసి ఉద్యోగ నియామకాల పారదర్శకతను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్లను రూపొందించామని, విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ఇప్పటికే మహిళా సంక్షేమానికి మహాలక్ష్మి పథకం ద్వారా కొత్త పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఏడాది ప్రజా ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, అర్హులైన వారికి ఉచిత విద్యుత్తు, సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇప్పటికే ప్రతిష్టాత్మకమైన పథకాలను అమలు చేసి కొత్త చరిత్రను సృష్టించామని, రైతు భరోసా విధివిధానాలను సైతం రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి తర్వాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తామని పేర్కొన్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం తరఫున ఏడాదికి 12 వేల రూపాయలు ప్రభుత్వం అందించనుందన్నారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలను సైతం నిర్లక్ష్యం చేసి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, కానీ తమ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను సైతం ప్రక్షాళన చేస్తుందని విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ఇటీవల ప్రభుత్వం కొత్త మెనూ ప్రకటించిందని గుర్తు చేశారు. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడానికి ఇప్పటికే ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించిందని తెలిపారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేదని గుర్తు చేశారు. ప్రతి రేషన్ కార్డుదారునికి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని గాడిపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# దేవాలయంలో బదిలీలు లేనట్టేనా !


**-పదేళ్లు గడుస్తున్న నేటికీ బదిలీ కానీ ఉద్యోగులు**

**-పై స్థాయి అధికారులతో మంతనాలు వల్ల బదిలీలు లేనట్లా ?**

**-అమ్మవారి సన్నిధానంలో అంత ఆసారు వారైనా !**

**-నేటికీ లెక్కల్లోకి రాని అనేక వసూళ్లు ?**

**-జిల్లాస్థాయి దేవదాయ శాఖ స్పందించాలంటూ ప్రజలు విజ్ఞప్తి**



అశ్వారావుపేట డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక)తెలంగాణలోని ఏ ప్రభుత్వ శాఖ అయిన ఉద్యోగ బదిలీలు మూడు సంవత్సరాల కాలం ముగియటంతో సాధారణ బదిలీలు కొనసాగిస్తారు. దీనికి కారణం ప్రభుత్వ ఉద్యోగులు బదిలీలు లేకుండా స్థానికంగా ఉండటమే కాకుండా అనేక పరిచయాలు ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొంటారని అంకిత భావంతోనే ప్రభుత్వం బదిలీలు కార్యక్రమాలను కొనసాగిస్తుంది. ఇటువంటి బదిలీలు రకరకాల సందర్భాలను బట్టి కొనసాగిస్తారు. కానీ ఏ ప్రభుత్వ ఉద్యోగి అయిన ఒకే ప్రదేశంలో 10 సంవత్సరాల వరకు బదిలీలు కాకుండా స్థానికంగా ఉండేందుకు అనేక అక్రమ మార్గాలను సృష్టించుకుని పై స్థాయి అధికారులతో మమికమై బదిలీలు కాకుండా ఉండేందుకు అనేక విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తుంటారు. కొందరు రాజకీయ ప్రజాప్రతినిధులతో సత్య సంబంధాలను ఏర్పాటు చేసుకొని బదిలీలు కాకుండా ఉండేందుకు విష ప్రయత్నాలు కొనసాగిస్తుంటారు. అలాగే మరికొందరు ఉన్నత స్థాయి అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు చెల్లించుకుంటూ బదిలీ కాకుండా ఉండేందుకు వక్రమార్గాలను ఎంచుకుంటారు. అశ్వరావుపేట మండల పరిధిలోని వినాయకపురం గ్రామ పరిది లోని శ్రీశ్రీశ్రీ చిలకల గండ ముత్యాలమ్మ ఆలయంలోని కొందరు గత పది సంవత్సరాల నుండి వివిధ రకాల ఉద్యోగులను కొనసాగుతూ బదిలీ కాకుండా ఉండటం తో మండలంలో పెద్ద చర్చిని అంశంగా మారింది. దేవాదాయ శాఖ అయిన బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని అన్వేని కారణాలవల్ల బదిలీలు కాకపోవటం జరిగిందని కొందరు కొట్టి పారేస్తున్న మరికొందరు మాత్రం పై స్థాయి అధికారులకు భారీగా ముడుపులు చెల్లించడంతో ఒకే వ్యక్తి పది సంవత్సరాలు గా విధులు నిర్వహించడం గ్రామాల్లో చర్చిని అంశంగా మారింది. నిజానికి తెలంగాణ రాష్ట్రం గత ప్రభుత్వం అనేక బదిలీలు కొనసాగించినప్పటికీ కొందరు వేరే ప్రదేశానికి బదిలీలు అవకాశం ఉన్నప్పటికీ వెళ్లకుండా ఉండేందుకు వక్రమార్గాలను ఎంచుకున్నారని అందువల్లనే బదిలీలు ఉన్న వేరే ప్రదేశానికి వెళ్లలేదని మండలంలో గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. నిజానికి ప్రభుత్వం పరమైన ఏ ఉద్యోగులైన మూడు సంవత్సరాల కాల పరిమితిలోనే ఒక ప్రదేశాల నుంచి మరో ప్రదేశానికి బదిలీ కావడం జరుగుతుంది. ప్రభుత్వపరమైన కొన్ని సందర్భాల వల్ల ఆ బదిలీలు ఐదేళ్లకోసారి లేక ఆరు సంవత్సరాల కోసజరగటం సర్వసాధరాణంబదిలీఅన్నమాటసర్వసాధనమైనప్పటికీ కొందరు బదిలీలు కాకుండా ఉండేందుకే జిల్లా స్థాయి అధికారులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా ఒక వ్యక్తి పది సంవత్సరాలు ఒకే ప్రదేశంలో ఉద్యోగంలో విధివిధానాలు కొనసాగించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఆలయ అధికారుల బదిలీలను కొనసాగించి విధంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుకుంటున్నారు. ఇట్టి విషయంపై ఆలయ ఈవో సూర్య ప్రకాష్ రావుని చరవాణి ద్వారా వివరణ కోసం ప్రయత్నం చేయగా స్పందన కరువైంది

# పేదలకు దుప్పట్ల పంపిణీ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):తలకొక్కుల చంద్రకళ 9 వ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఆదివారం పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ట్రస్ట్ భవన్ లో పేదలకు చలికాలం కావడంతో సోలాపూర్ చెద్దర్లు పంపిణీ చేశారు. పేదలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్. తలకొక్కుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

### -నిందితుల నుండి 76 గ్రాముల గంజాయి స్వాధీనం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):గంజాయి తాగుతూ విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను మర్కుక్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఇద్దరు నిందితుల నుండి 76 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మర్కుక్ ఎస్సై దామోదర్ నిందితుల వివరాలు విలేకరులకు వెల్లడించారు. గీర్మిల్ల సాయిమధు(19) నివాసం కర్కపట్ల, మండలం మర్కుక్ జిల్లా సిద్దిపేట, సారా మహేష్ (19) నివాసం కర్కపట్ల, మండలం మర్కుక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు. సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది మర్కుక్ ఎస్ఐ దామోదర్, సిబ్బంది కలసి కర్కపట్ల గ్రామ శివారులో పై ఇద్దరు నిందితులు కలసి గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్నారని, నమ్మదగిన సమాచారంపై శనివారం సాయంత్రం వెళ్లి రైడ్ చేసి పై ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 76 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు



నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పై ఇద్దరు నిందితులను మర్కుక్ ఎస్ఐ దామోదర్ ఆదివారం అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ఇతర ప్రదేశాలలో ఎవరైనా అక్రమంగా గంజాయి కలిగి ఉన్న విక్రయించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై దామోదర్ సూచించారు.

# అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి భహిరంగ క్షమాపణలు చెప్పాలి

### -హైకోర్టు న్యాయవాది దివాకర్

సిద్దిపేట,డిసెంబర్22(తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హెం మంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని హైకోర్టు న్యాయవాది ఎద్దు దివాకర్ డిమాండ్ చేశారు.డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్వర్యంలో సితాఫల్ మండి అంబేద్కర్ విగ్రహనికి వేస్తున్న 5 వ వారం అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమం అదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టున్యాయవాది దివాకర్ మాట్లాడుతూ నిండు పార్లమెంటు లో అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఫ్యాషన్ గా మారిందని ఎదైన దేవుడి పలికితె సప్త స్వర్గం అని అమిత్ షా వ్యంగంగా మాట్లాడి అంబేద్కర్ ను అవమానపరిచాన్నారు.అణగారిన వర్గాలకు ఏదేవుడు హక్కులు కల్పించలేదని అంబెద్కరే హక్కులు కల్పించిన నిజమైన దేవుడన్నారు. కొట్లాది మంది జీవితాలలో వెలుగులు నింపిన భారత



రాజ్యాంగాన్ని ధ్వంసం చేసెందుకు జరుగుతున్న కుట్రలను ప్రతిఘటించాలన్నారు.అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమం నిర్వహిస్తు మహిళలను చైతన్య పరుస్తున్న డిబిఎఫ్ ను ఆయన అభినందించారు.భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ గృహ కార్మిక సంఘం నాయకులు వెంకటమ్మ, శశికళ, పార్వతి, కవిత, స్వాతి, అనిత ,చిత్రలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగం

### -ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ
### -మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఖర్చుతో కూడుకున్న వైద్యం కోసం ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచే గొప్ప కార్యక్రమం ముఖ్యమంత్రి సహాయ నిధి అని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికంగా ఆదుకున్న ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండలం సింగన్నగూడ గ్రామం మాజీ తాజా సర్పంచ్ బాలకృష్ణ, దౌల్తాబాద్



మండలం ఇందుప్రియాల మాజీ తాజా ఎంపీటీసీ మల్లేశం, విలేజ్ ప్రెసిడెంట్ వేంపల్లి శ్రీనివాస్, బుర్ర నాగమణి, చీరాల సంధ్య, మామిడి రాములు, జిన్నా కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలకు పోషక ఆహారాన్ని అందించాలి..



### -ధూలిమిట్ట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుముల కరుణాకర్ రెడ్డి

ధూలిమిట్ట/సిద్దిపేట, డిసెంబర్ 22 (తెలంగాణ పత్రిక): పిల్లలకు ఎదుగుతున్న దశలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ధూలిమిట్ట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుముల కరుణాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా ధూలిమిట్ట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రతి నెల నిర్వహిస్తున్న పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో భాగంగా శనివారం తెలంగాణ ఆహార పండుగ నిర్వహించారు. ఈ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుముల కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఎదుగుతున్న దశలో పోషక విలువలతో కూడిన పోషకాహారము అందించడం ముఖ్యమని చెప్పారు. శరీరానికి పిండి పదార్థాలు, మాంస కృతులు, క్రొవ్వులు, ఖనిజ లవణాలు, విటమిన్లు అవసరమని తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థినీ, విద్యార్థుల తల్లులు స్వయంగా తయారుచేసిన నవ్వులు, కాజు లడ్డు, పల్లిపట్టి, మిక్స్, వెజిటేబుల్ రైస్, సర్వపిండి తదితర పౌష్టిక ఆహార పదార్థాలను ప్రదర్శించి వాటిలో గల పోషక విలువల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుక వెంకటయ్య, కక్కెర్ల నాగరాజు, మానుక శ్రీనివాస్, వంగ శ్రీనివాస్ రెడ్డి, ఇర్రి రాజిరెడ్డి, గొట్టిపర్తి భాస్కర్, నాగులపల్లి రాములు, నిమ్మ సురేందర్ రెడ్డి, పిడిశెట్టి నరేష్, వెగ్గలం సతీశ్ కుమార్, సుద్దాల రంజిత్ కుమార్, యామ రాజు, కాంపెల్లి సమత, సందిటి సులోచన, మల్లం సత్యనారాయణ, సిరబోయిన రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ ను దర్శించుకున్న కత్తి కార్తీక గౌడ్

దుబ్బాకప్రతినిధి, డిసెంబర్22(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట్ భూంపల్లి మండలం రామేశంపల్లి గ్రామంలో మహేందర్ గౌడ్ నిర్వహిస్తున్న ఎల్లమ్మ ఉత్సవంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి మాజీ ఎంపిటిసి యాదా గౌడ్, చిన్ననిజాంపేట్ మాజీ ఎంపీటీసీ బందరి లక్ష్మీ స్వామి గౌడ్, రామేశంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు బండారి నందం గౌడ్, సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, కొత్త దేవీ రెడ్డి, దుబ్బరాజా గౌడ్, సాయ గౌడ్, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే

కొండపాక, డిసెంబర్ 19, (తెలంగాణ పత్రిక):దుద్దెడ గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గురువారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా రూపొందించడానికి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇళ్ళు లేని నిరుపేదలకు మొదటి దశ ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవకాశం కల్పిస్తామని తెలిపారు. దరఖాస్తుదారులు తమ సొంత స్థల ధృవీకరణ పత్రాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పంజా అఖిల్ యాదవ్, కొండపాక మండల ఎస్సీ సెల్



అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్, నూరుద్దీన్, కనకారావు, ఆరేపల్లి భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపియుపిఎస్ వన్ పాఠశాలలో ఘనంగా గణిత మేధావి రామానుజన్ వేడుకలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 21, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని ఆర్అండ్ఆర్ పల్లెపహాడ్ ఎంపియుపిఎస్ వన్ పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మానవ మనుగడకు ఆయన చేసిన సేవలు అమోఘమని ప్రధానోపాధ్యాయులు మహాదేవుని భాస్కర్ అన్నారు. ఎంపియుపిఎస్ వన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రామానుజన్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు స్వయంగా గణిత శాస్త్ర ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించారు. ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గణితం టీచర్ మంజుల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రీనివాస



రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని ప్రపంచం గర్వించదగ్గ మహా మేధావి శ్రీనివాస రామానుజన్ అని మానవ మనుగడ గణిత శాస్త్రంపై ఆధారపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రేణుక, ప్రభావతి, గీతా మాధురి, సిహెచ్ శ్వేత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇది ప్రజా ప్రభుత్వం కాదు... ఇది ప్రజలను మోసగించే ప్రభుత్వం

### -ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి
### - ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కక్ష సాధింపుకు పాల్పడుతోంది.
### - బిఆర్ఎస్ నేతల పై బనాయించిన అక్రమ కేసులు వెంటనే రద్దు చేయాలి.
### -మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్అన్నారు. మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రంలో పత్రిక విలేకరులతోమాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీఅధికారంలోకివచ్చిసంవత్సరకాలంఅవుతున్నప్పటికీ ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల హామీలను దాటవేస్తుందని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు, నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతోనే పబ్బం గదుపుతుందని, ప్రజలకు ఇచ్చినహామీలను ఆచరణలో పెట్టి నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఆశలు నిరాశ చేయవద్దని అన్నారు. రైతులకు రైతు భరోసా పూర్తి స్థాయిలో రుణమాఫీ ఇవ్వకుండా ఎగనామం పెట్టాలని ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఈ ఖరీఫ్ సీజన్ లో కొన్ని గ్రామాలలో రైతులు దళారులను ఆశ్రయించి వడ్లను అమ్మి నష్టపోతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి . కేవలం కాలం వెల్లదీస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావు కేటీఆర్ లను విమర్శిస్తూ కాలయాపన చేయడం తప్ప ప్రజలకు మీరు ఈ పది నెలల్లో చేసింది ఏముందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిన ఇంకా రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు రైతు భరోసా ఇవ్వలేదు వృద్ధాప్య వితంతులకు పెన్షన్లు 4000 రాలేదు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ తులం బంగారం పై హుస్సే లేదు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇవ్వలేదు ఇలా చెబుతూ పోతే మీ ఆరు గారంటీల హామీలు గాలికి తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను హామీల అమలులో కాలయాపన చేయొద్దని ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షా నిలబడడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరిష్ రావు, గారి నాయకత్వంలో ఎప్పుడు ప్రజల రైతుల పక్షాన నిరుద్యోగ యువత పక్షాన పోరాటాలకు సిద్ధంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని కృష్ణ గౌడ్ తెలిపారు

# ద్విచక్ర వాహన దొంగలు అరెస్టు రిమైండర్ తరలింపు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 22ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ వ్యక్తికి సంబంధించిన ద్విచక్ర వాహనం చోరీకి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించామని ఎస్సై రమాకాంత్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన దాసరి అజయ్ కుమార్ అనే వ్యక్తి ఈనెల 17వ తారీఖున గొల్లపల్లి బస్టాండ్ లో ఇంటి నిర్మాణం వద్ద తన పల్సర్ వాహనాన్ని పార్కు ఉంచగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా శనివారం ఉదయం తొమ్మిది గంటలకు ఎల్లారెడ్డిపేట రెండో బైపాస్ లో కామారెడ్డి జిల్లా మాచరెడ్డి మండలంకు చెందిన ముద్ర కోలా శ్రీకాంత్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంతో అనుమానాస్పదంగా తిరుగుతూ పట్టుపడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా పల్సర్ వాహనాన్ని దొంగతనం చేసి కామారెడ్డి పట్టణానికి చెందిన టాక్ అర్జున్ సింగ్ అనే వ్యక్తి వద్ద వాహనాన్ని అమ్మకం కోసం పెట్టడం జరిగిందని పేర్కొన్నాడు. వీరి ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ రమాకాంత్ తెలిపాడు

# మృతుడి కుటుంబ ఆర్థిక సహాయం అందజేత.

### -ఆపద్బాంధవుడు లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్


న్నశంకరంపేట్ డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక. మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మారుతి. అనారోగ్యంతో గత నాలుగు సంవత్సరాలుగా మంచానికి అంకితమై. మృత్యువు తో పోరాడి చివరికి గత పది రోజుల కిందట మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న హైదరాబాద్ కు చెందిన లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వెంటనే స్పందించి మృతుని భార్యకు 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతు తన దృష్టికి వచ్చిందని వారి కుటుంబానికి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దేవుని రూపంలో వచ్చిన మానవుడని అతని దేవుడు చల్లగా చూడాలని



కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో రామయంపేట్ మాజీ వార్డ్ మెంబర్ సౌమ్యా నాయక్ గ్రామస్తులు ప్రభాకర్ చారి, ఆంజనేయులు, రాజశేఖర్, స్వామి వాసు, బాల్ సింగ్, ఆర్ పి యం రాములు, ఈశ్వరయ్య, సిద్ధిరామ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన నకిలీ సర్టిఫికెట్ తో

# ప్రభుత్వ రాయితీలు...?


GOVERNMENT OF ANDHRA PRADESH
Handicapped Welfare Department
MEDICAL CERTIFICATE FOR ORTHOPAEDICALLY HANDICAPPED CANDIDATE
Issued G.O. Ms. No. 109 WDCW Dept. dated: 15-6-1992

Certified that I Dr. I. KAMESHWAR
Registration No. 37032 have this 18 day
of APRIL 2013 examined the candidate whose particulars are given below:

1. Name of the Candidate : DR PENDEM VENKAT RAMANA
2. Father's Name : PENDEM PANDU
3. R/o. : THUNGATHURTHY
4. Mandal : THUNGATHURTHY
5. Dist. : NALGONDA
6. Sex : MALE
7. Approximate Age
8. Identification Marks
9. a) Name of Disability (Tick relevant from following list) Post Polio Paralysis Hemiplegia Quadraplegia Malunite fracture nerve paralysis upper extremity Lower Extremity Limp painful shortening deformity congenital acquired above knee/hip Hemipelvecto myasymes ... fingers below elbow above elbow shoulders fore quarter, unilateral bilateral
b) Extent of Disability (Estimate in percentage) (MC Bride Scaale)
On Anatomic Functional (Parents) Assesment Examiner's Assessment
Economical basis mention as percentage
c) Use of applicant (Tick relevant from following list) Caliper crutch above knee below knee prosthesis ... Unilateral bilateral above elbow below elbow Hemi pelvectomy shoulder disarticulation
d) Any operation done or indicated (Photograph attested)
e) To show the nature of Disability and any appliance is used

Signature of the Candidate
Dr. K. SURESH KUMAR
DR. I. KAMESHWAR
MS (Ortho)
CIVIL SURGEON SPECIALIST (ORTHO)
Reg. No. 37032
Dist. Hospital, Nalgonda.
Signature of the Orthopaedic Surgeon
6/7

## ఖమ్మం డిఎంహెచ్ఓ కార్యాలయంలో అవినీతి అధికారి...?

**మొదటి పేజీ తరువాయి**

ఖమ్మం తెలంగాణ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 22: ఖమ్మం జిల్లాలోపవిత్రమైన ఉద్యోగ ధర్మం నిర్వహించే ఓప్రభుత్వ డాక్టర్ వ్యవహరించిన తీరు ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా చర్చనీయా ంశం అయింది. కేవలం 25% అంగవైకల్యం ఉన్నట్లుగా సర్టిఫికెట్ సృష్టించి ఆసర్టిఫికెట్‌ను రాజమార్గంగా ఎంచుకొని ప్రమోషన్లు రాయితీలు, బది లీలు లాంటి వ్యవహారాలలో ఉపయోగించుకొని లబ్ధి పొందిన వైనంపై అనేక ఫిర్యాదులు విమర్శలు వినిపిస్తున్నాయి. సదరువైద్యుడు సూర్యా పేట జిల్లాలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా వ్యవహ రించే సమయంలో 25%అంగవైకల్యం కలిగిన మ్యానువల్ సర్టిఫికె ట్‌తో లబ్ధి పొందుతున్న ట్లుఅవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపిస్తూ ఓసామాజిక కార్యకర్త కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు డాక్టర్ ఈ ధృవీకరణ పత్రమును అడ్డం పెట్టుకొనిప్రమోషన్లు బదిలీలు రాయితీలు పొందినట్లు ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. మాన్యువల్ ధృవీకరణలో 25%వైకల్యం కలిగినట్లుగా సర్టిఫికెట్‌ను పొంది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ రాయితీలు ఇతర లబ్ధిని పొందినట్లు ఓ సామాజిక కార్యకర్త జూన్ 10 2024లో సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యము ఉన్నదని తెలుస్తోంది. సదరు అవినీతి డాక్టర్ 2013 నుండి 2022 డిసెంబర్ వరకు 2000 రూపాయల అలవెన్స్‌లుఐటి రాయితీ లు బదిలీలు పదోన్నతులు పొందుతున్నట్లు సూర్యాపేట జిల్లా సామాజిక కార్యకర్త సమగ్ర వివరాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది.

మాన్యువల్ సర్టిఫికెట్స్ వికలాంగుల వయోవృద్ధుల శాఖ జీవో ఎమ్ ఎస్ నెంబర్31 అనుసరించి డిసెంబర్ 12009న మ్యాను వల్ సర్టిఫికెట్లు రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. కొత్తగా 2010 నుండి సదరం సర్టిఫికెట్లు పొంది 40%పై గా వైకల్యం ఉన్న వారికి మాత్రమే వర్తించే రాయితీలు పొందుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. పైగా 2013 సంవత్సరంలో పొందిన మ్యానువల్ సర్టిఫికెట్‌ను అడ్డం పెట్టుకొని తనకున్న అధికార బలంతో దర్జాగా రాయితీలు ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

ఆడాక్టర్‌కు ఎటువంటి వైకల్యం లేనట్లు కొందరు ఆరోపిస్తున్నారు. కాగా సదరు వైద్యుడు రిజిస్ట్రేషన్ నెంబర్ 37032 ప్రకారం ఏప్రియల్ 18 2013 సంవత్సరంలో 372 నెంబర్ ప్రకారం అక్రమ ంగా అడ్డగో లుగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అంగవైకల్యం సర్టిఫికెట్ పొందినట్లు సమాచారం అందింది.

### వివరాలు అడిగితే విలేకరిపై ఒంటికాలితో లేచిన అవినీతి డాక్టర్...

కాగా ఆ సర్టిఫికెట్ తో ప్రభుత్వ రాయితీలు ప్రమోషన్లు తోపాటు ఐటీ రాయితీలు పొందుతున్న ఆ వైద్యుడు ను వివరణ కోరేందుకు తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం కలెక్టరేట్లోని డిఎంహెచ్వో ఛాంబర్ లో విధులు నిర్వహిస్తున్న సదరు డాక్టర్ వద్దకు వెళ్లి అనుమతి తీసుకొని వివరణ అడుగుతుండగా సదరు డాక్టర్ ఆవేశంగా మాట్లాడుతూ, ఆరోపణలు కాదు రుజువులు కావాలని అని తనతో అంటున్నా డాక్టరు ఆధారాలు ఉన్నాయి.? 25 శాతం వైకల్యం ఉన్నమాట వా స్తవం కాదా? రాయితీలు పొందటం లేదా? అంటూ ప్రశ్నించేసరికి సదరు డాక్టర్ ఒంటి కాలు పై లేచి మీ పత్రిక ఏది మీ ఎడిటర్ సీఈఓ ఎవరు? పేరు చెప్పండి నెంబర్లు ఇవ్వండి ?నేను చూసుకుం టాను? ఏం రాసుకుంటారో రాసుకోండి? కాగా మళ్లీ కలగజేసుకున్న ప్రతినిధి సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు వ్యవహారం ప్రస్తావించగా మరింత కోపం తో ఊగిపోతూ సూర్యాపేట జిల్లా వివరాలు మీకు అవసరం లేదు.? సుమారు 5 నెలల క్రితం ఇక్కడికి వచ్చాను ఇక్కడ విషయాలు మాత్రమే అడగండి అసలు నేను చెప్పను ఏమి రాసుకుంటారో రాసుకోండి. నేను చూసుకుంటాను అంటూ తెలంగాణ పత్రిక ప్రతినిధిపై అధికారి వీరంగం చేశారు. పైగా తన చాంబర్ లోని ఉద్యోగులను సిబ్బందిని పత్రికా ప్రతినిధిపై ఉసి గొల్పే చర్యలకు దిగటం విశేషం. కాగా సదరు డాక్టర్ వ్యవహరిస్తున్న వ్యవహారాన్ని తెలంగాణ పత్రిక ప్రతినిధి దృశ్యాలను రికార్డ్ చేశారు.

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ వివరణ...

కాగా ఈవిషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ కళావతిని వివరణ కోరగా వికలాంగుల సర్టిఫికెట్‌తో రాయితీలు ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు పొందలేదని సర్టిఫికెట్ వ్యవహారం తన దృష్టికి రాలేదని ఆమె చెప్పారు.

### జిల్లా కలెక్టర్ స్పందించాలి...

ఉమ్మడిఖమ్మం జిల్లావ్యాప్తంగా ఈ విషయం సంచలనంగా మారింది ఇప్పటికైనాసంబంధిత అధికా రులుజిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి అక్రమ మార్గంలో అడ్డగోలుగా నకిలీధృవీకరణలు పొంది చలామణి అవుతున్న సదరు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మదర్సాలో మైనర్ విద్యార్థిని అదృశ్యం..!



## - సంబంధం లేని సమాధానాలు చెప్తున్న ప్రిన్సిపాల్ షేక్ మౌలానా..!

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతిదీ డిసెంబర్ 22:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మదర్సాలో మైనర్ విద్యార్థిని శనివారం అదృ శ్యమైనట్లు సమాచారం. ఈ విద్యార్థినిసుమారు 12,13 సంవ త్సరాల మధ్య వయసు ఉంటుందని ఈమె కామారెడ్డి మండలనికి చెందిన ఓ గ్రామానికి చెందినబాలికగా స్థానికులు పేర్కొంటున్నారు. మదర్సా లో మైనర్ బాలిక అదృశ్యం కవడంతో పట్టణంలోని విద్యా ర్థినిల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.జీవధాన్ ఘటన మరువక ముందే మరో ఘటన తేరపైకి రావడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపన్న వద్ద అన్న సందిగ్ధంలో పడిపో తున్నారు. ఈ బాలిక అదృష్టమైనప్పటికీ అటు విద్యాశాఖ అ ధికారులకుఫిర్యాదులు అందకపోవడం పట్లపలు అనుమానాలకు తావిస్తోంది. పాఠశాల ఆవరణంలో సిసి కెమెరాలు లేకపోవడంతో ఎవరు వస్తున్నా రో, ఎవరు వెళ్తున్నారో సమాచారం ఏమి ఉండకపో వడంతో జరిగిన విషయాలు తెలియకుండా ఉన్నాయి. శనివారం సైతం ఆటోలో సదరు విద్యార్థిని పాఠశాలకువచ్చినట్లు గా ప్రిన్సిపాల్ షేక్ మౌలానా పేర్కొన్నారు.ఈ బాలిక ఎలా అదృశ్యం అయిందో తెలువదని ప్రిన్సిపాల్ షేక్ మౌలానా అన్నారు.

**నిద్రావస్థలో విద్యాశాఖ అధికారులు...?**

విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఈ ఘటన చూస్తే అర్థమవుతుంది. ప్రవేట్ విద్యా సంస్థల యజమానులు కొందరు వారి పాఠశాలల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నా యి. కామారెడ్డి పట్టణంలో ప్రైవేటు పాఠశాలకు పంపిన విద్యార్థినిలు తిరిగి ఇంటికి వచ్చేవరకు తల్లిదండ్రులు బిక్కు బిక్కుమంటూ ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది.

**ఆటోలో వచ్చినట్టు తెలుస్తోంది మదర్స ప్రిన్సిపల్ (షేక్ మౌలానా)**

ఈ విషయంపై మదర్సా ప్రిన్సిపల్ షేక్ మౌలానాను వివరణ కోరగా పాఠశాలకు విద్యార్థులు వచ్చే సమయం గడిచిపోయినతర్వాత అమ్మా యి కనిపించకపోవడంతో వారిఇంటికి ఫోన్ చేశామని అక్కడికి వారు రాలేదని చెప్పడంతో స్థానికంగా పాఠశాలలో విచారించగా ఆటో లో మదర్సావద్దకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఎలావెళ్ళిందో అనే సమాచార ం లేదని పాఠశాల ప్రిన్సిపల్ తెలపడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ బాలిక ఆచూకీ కనుగొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.


**మదర్సాలకు ఎలాంటి అనుమతులు లేవు.. ఎంఈఓ..**

విద్యార్థినిఅదృశ్య విషయమై ఎంఈఓఎల్లయ్య వివరణ కోరగా మద ర్సాలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. అనుమతులు లేని పాఠశాలలపై తగిన చర్యలను తీసుకొని విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రపంచంలోనే అత్యంత

# ఖరీదైన పుట్టగొడుగులు..

కాశ్మీర్‌లో పెరుగుతున్న గుచ్చి మష్రూమ్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుట్టగొడుగులలో ఒకటి. ఇది చాంటెరెల్స్, యూరోపియన్ వైట్ ట్రఫుల్ లేదా యార్సా గున్‌బు ..వీటికంటే ఈ పుట్టగొడుగుల ధర వేలల్లో ఉంటుంది. అయితే ప్రపంచంలోని ఐదు అత్యంత ఖరీదైన పుట్టగొడుగులలో ఒకటైన గుచ్చి భారతదేశంలోని దక్షిణ, ఉత్తర కాశ్మీర్‌లో మాత్రమే లభిస్తుంది. వీటి ప్రత్యేకత ఏంటంటే..వీటిని మానవులు ఫామ్ చేయలేరు. ఎందుకంటే అవి వాటికంతట అవే సహజసిద్ధంగా పెరుగుతుంటాయి. ఇంగ్లీషులో మోరెల్స్ అని, ఉర్దూలో గుచ్చి అని అంటారు. కొండలపై నివసించే వారు వీటిని కష్టపడి సేకరించి డబ్బు సంపాదించుకుంటున్నారు. దీన్ని ప్రకృతి యొక్క అమూ ల్యమైన నిధిగా అంటుంటారు. వీటిని సేకరిం చాలంటే ఎత్తై న కొండలు, పర్వతాలను ఎక్కాల్సి ఉంటుంది. కాగా గుచ్చి పుట్టగొడుగులు మార్చి,ఏప్రిల్ నెలల్లో ఎక్కువగా లభిస్తాయి. ఈ సమయంలో ఉ రుములతో కూడిన వర్షం కురుస్తుంది. కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉన్న చాలా అందమైన గ్రామం అరిపాల్‌లో గుచ్చి ఎక్కువగా లభిస్తుంది. ఇక్కడ వీటిని ఎండబెట్టి మార్కెట్లోకి విక్రయిస్తుంటారు. నాణ్యమైన గుచ్చి కిలో రూ.40 వేల వరకు విక్రయి స్తున్నారని తెలిస్తే ఆశ్చర్యపో తారు.చైనీస్,అరబిక్, ఇటాలియన్ వంటి అనేక రకాల వంటకాల్లో వీటిని ఉ పయోగిస్తున్నప్పటికీ, కాశ్మీరీ ఆహారంలో వీటిని ఎక్కువగా ఇష్టపడతారు. వాటిని పులావ్, కోర్మా లేదా స్టఫింగ్‌లో



తయారుచేసే రుచి మరే ఇతర వంటకాల్లో చూడలేము. గుచ్చి కాశ్మీర్‌లోని ఇతర అద్భుతమైన రుచులతో కలిపితే, పులావ్ మరింత రుచికరంగా మారుతుంది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇష్టమైన కూరగాయలలో ఒకటిగా చేర్చారు. ఒక ఇంటర్వ్యూ లో, ప్రధాని మోదీ దాని రుచి గురి ంచి కూడా చెప్పారు. ఇవి ప్రత్యేక సందర్భాలలో ప్రత్యేక అతిథుల కోసం మాత్రమే తయారు చేస్తారు. భారతదే శంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా గుచ్చి మష్రూమ్ బాగా డిమాండ్ ఉంది. కాశ్మీర్‌లో లభించే ఈ పుట్టగొడుగు నేడు ప్రపంచంలోని అనేక పెద్ద రెస్టారె ంట్‌ల మెనూలో చేర్చడానికి కారణం ఇదే.


సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



గౌ॥ శ్రీ ఎన్. బలరామ్ గారు
C & MD, SCCL



శ్రీ జి.దేవేందర్ గారు
జనరల్ మేనేజర్,
SCCLమందమర్రి ఏరియా

1920 డిసెంబర్ 23వ తేదిన సింగరేణిగా ఆవిర్భవించి నేడు సిరుల తల్లిగా దక్షిణ భారతదేశంలోనే ఏకైక బొగ్గు పరిశ్రమగా కొనసాగుతున్న సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా సింగరేణి యాజమాన్యానికి, అధికారులకు, కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మా హృదయపూర్వక ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలతో....

సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్
మందమర్రి ఏరియా


Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# మెదక్ చర్చి 100 సం.లుగా విశ్వాసం నమ్మకం దేవుని కృపకు మార్గనిర్దేశనం...

**- అనేక మంది జీవితల మార్పుకు శ్రీకారం**
**- విజయానికి క్రీస్తు బోధనలకు జీవం ఇచ్చే ప్రతీక.**
**- శాంతి కోరేవారికి మెదక్ చర్చి ప్రతీక.**
**- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ.**

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22: తెలంగాణ పత్రిక:గవర్నర్ కు ఘనంగా స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు ఆదివారం మెదక్ జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ ముందుగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు, పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవ జిష్ణు దేవ్ వర్మ ఆదివారం మెదక్ చర్చికి రాక సందర్భంగా గురువులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తొలుత చర్చి ప్రాంగణంలోకి రాగానే మెదక్ ఆర్డీఓ రమాదేవి రాష్ట్ర గవర్నర్ గారికి పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. చర్చి నిర్వాహకులు రెడ్ కార్పెట్ వేసి ఘనమైన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ క్రీస్తు శిలువ వద్దకు వెళ్లి ప్రార్ధనలో పాల్గొన్నారు. అనంతరం గురువులు గవర్నర్ ను శాలువా, చర్చి నమూనా విగ్రహాన్ని గవర్నర్ కు అందజేశారు.మెదక్ చర్చి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ. సన్మానీయ అతిథులు, సోదరులు, సోదరీమణులు, పిల్లలు, ఈరోజు మెదక్ లో కాథెడ్రల్‌లో ఈ ఆనందకరమైన సందర్భంగా ఒకటిగా సమావేశమై ఉన్న మీ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.మెదక్ కాథెడ్రల్ 2024 శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. చర్చికి 100 సంవత్సరాల సంబరమే కాదు, విశ్వాసం, తపన ఆ భగవంతుని అమోఘమైన కృపకు నిదర్శనంగా నిలిచే ఒక మహత్తర ఘట్టం అని పేర్కొన్నారు. ఈరోజు మనం ఇక్కడ సమావేశమైన ఈ సందర్భంలో క్రీస్తు చెప్పిన మాటలను ఆలోచిద్దాం ఎక్కడ ఇద్దరు లేదా ముగ్గురు నా నామంలో కూడి ఉన్నారో అక్కడ నేను వారితో ఉంటాను గత శతాబ్దంగా, మేదక్ కాథెడ్రల్ అనేక మందికి దైవ సాన్నిధ్యానికి కేంద్రంగా నిలిచిందనీ, ఒక విశ్వాసం పెంపొందిన స్థలంగానే కాక అనేకమంది జీవితాలు మారిన ప్రదేశంగా నిలిచిందన్నారు.మెదక్ కాథెడ్రల్ పునాదిని 20వ శతాబ్దం ప్రారంభంలో మహా కష్టకాలంలో, కరువు వేధించిన సమయంలో వేశారు. రేవరెండ్ చార్లెస్ వాకర్ తమ అపారమైన విశ్వాసంతో దయతో నడిపింపబడుతూ. ప్రజలకు ఉపశమనం ఇచ్చి భవిష్యత్తు తరాల కోసం ఆశకి సౌధంగా నిలిచే దేవాలయాన్ని నిర్మించే స్వప్నం చూసారన్నారు. గోతిక్ రివైవల్ శైలిలో నిర్మించబడిన ఈ కాథెడ్రల్, ఏషియా ఖండంలోని అతిపెద్ద మెదక్ చర్చిలలో ఒకటిగా నిలుస్తోందనీ. 5,000 మందికి పైగా భక్తులను ఆశ్రయించే సామర్థ్యం గల ఈ చర్చి, దాని అద్భుతమైన మినారులు, అందమైన స్టెయిన్డ్ గ్లాస్ విండోలు, మరియు స్ఫూర్తిదాయకమైన రూపకల్పనతో, కేవలం శిల్పకళా మాత్రమే కాకుండా, ఈ సమాజం ఉమ్మడిగా కలిసికట్టుగా సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. మెదక్ కాథెడ్రల్ కేవలం ఒక నిర్మాణం కాదుబీ ఇది క్రీస్తు బోధనలకు జీవమిచ్చే ప్రతీక. మీకు తెలిసిన ఈ నా అన్నదమ్ములలో ఎవరికి చేసినా, నాకు చేసినట్లే. ఈ మాటలకు అనుగుణంగా గత శతాబ్దంగా ఈ చర్చి అనేకమందికి విద్య, వైద్యం, మరియు ఆధ్యాత్మిక మార్గనిర్దేశనం అందించిందనీ గుర్తు చేశారు.ఈ శతాబ్ది ఉత్సవం కృతజ్ఞతతో పాటు క్రియాశీలతకు పిలుపుగా కూడా నిలుస్తుందనీ. ఈ పవిత్ర స్థలం వారసత్వాన్ని గౌరవించే సమయంలో దాని ప్రేమ, సేవ, న్యాయానికి చేసే కృషికి మనమందరం మరోసారి సంకల్పం చేసుకుందమని. నేను మిమ్మల్ని ప్రేమించినట్లే మీరు ఒకరిని మరొకరు ప్రేమించండి అనే క్రీస్తు బోధనకు ఈ కాథెడ్రల్ ప్రతీకగా నిలుస్తుందనీ పేర్కొన్నారు.ఈ శతాబ్ది ఘట్టం మెదక్ కాథెడ్రల్ పనిని కొనసాగించడానికి మనందరినీ ప్రేరేపించాలన్నారు. అవసరమైన వారికి చేయూత అందించటంలో, సామాజిక న్యాయానికి బలంగా నిలవడంలో, ఈ ప్రపంచంలో ప్రేమా దీప్తిని వ్యాపింపజేయడంలో మన కృషి కొనసాగించాలనీ పిలుపునిచ్చారు.ఈ 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన చర్చిలో కృపానుగ్రహాన్ని



దేవునికి సమర్పించుకుంటూ, ఈ గొప్ప దేవాలయాన్ని మనకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానీ అలాగే, ఈ ప్రయాణాన్ని సాధ్యం చేసిన అనేకమంది మిషనరీలు, కార్మికులు, సమాజ నాయకులు, మరియు భక్తుల అంకితభావానికి మన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుందమన్నారు.క్రీస్తు మాటలను నెరవేరుస్తూ,మీరు ప్రపంచానికి వెలుగై ఉండాలి. కొండమీద ఒక పట్టణం దాచబడలేదు మేదక్ కాథెడ్రల్ ఆ పట్టణంలా నిలిచి, ఆధ్యాత్మిక శక్తి శాంతిని కోరేవారికి మార్గదర్శిగా ఉండాలన్నారు.మేదక్ కాథెడ్రల్ భక్తులందరికీ శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ శతాబ్ది ఉత్సవం, మరొక శతాబ్దపు సేవ, విశ్వాసం, మరియు పరివర్తనకర ప్రభావానికి నాంది కావాలని కోరుకుంటున్నానారు. మీ అందరికీ ఒక శుభ క్రిస్మస్ , నూతన సంవత్సర శుభాకాంక్షలు అన్నారు. గౌరవం దేవునికి భూమిమీద శాంతి అందరికీ అనే సందేశం మన ప్రభువైన యేసు క్రీస్తు మనకు అందించారనీ. అందరి జీవితాల్లో శాంతి, అభివృద్ధి, విజయాలు ఉండాలని కోరుకుంటున్నాన్నారు.జై హింద్, జై భారత్ అంటూ ముగించారు. చర్చి కమిటీ సభ్యులు శాలూవాతో సన్మానించారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ఆశీర్వదించారు. ఈ



కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి దన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ప్రెస్ బ్రీటర్ ఇంచార్జ్ శాంతయ్య మెదక్ చర్చి కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి ఎస్సై ని సన్మానించిన యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ నాయకులు

మఠంపల్లి, డిసెంబర్ 22(తెలంగాణ పత్రిక) నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మఠంపల్లి ఎస్ ఐ శ్రీ పి బాబు ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన హుజూర్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం వీరయ్య యాదవ్, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వెంకట్ రెడ్డి,మఠంపల్లి మండల మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే సలీం, కాంగ్రెస్ పార్టీ యాతవాకిళ్ళ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కాసాని వెంకటాచారి, యాతవాకిళ్ళ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల అంజి యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జక్కుల గురవయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొమ్మకంటి వెంకటేశ్వర్లు యాతవాకిళ్ళ కాంగ్రెస్ పార్టీ యువ



నాయకుడు పులి రవి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీ లోకి చేరిక

నర్సంపేట డిసెంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చ నాయకురాలు సుత్రపు సరిత ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీ లోకి 18 వ వార్డు కు చెందిన మండల .రాజేష్ మరియు కొయ్యేడి మోహన్ బాబు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా రెడ్డి గారి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.



# మరమ్మతులు చేసి సాగునీరందించాలి

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి/ నెల్లికుదురు డిసెంబర్ 22: మానుకోట జిల్లా ఇనుగుర్తి- నెల్లికుదురు మండలాలలో తెగిన శ్రీరామ్ సాగర్ డిబిఎం 48,10 ఆర్ 1 కాల్వ కు మరమ్మతులు చేపట్టి వేసంగి కోసం సాగునీరు అందించాలని సిపిఎం నెల్లికుదురు మండలం కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వేలో భాగంగా రెండు మండలాల ఎస్సారెస్పీ కాలువలను సిపిఎం ఆదివారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు చిన్ననాగారం పరిధి మర్రికుంట కెనాల్ తెగి లోతుగా గండి పడిందన్నారు. దీంతో ఇనుగుర్తి మండలం మీట్యా తండా, నెల్లికుదురు మండలం నైనాల నెల్లికుదురు జామ తండా కాచికల్ రత్తిరాం తండా రామన్నగూడెం తదితర గ్రామాలకు సుమారు 23 కిలోమీటర్ల పొడవునా సాగు భూములకు నీరు అందకుండా పోయిందన్నారు. మదనతుర్తి కాల్వ ధ్వంసం అయిందని మరమ్మతు చేయాలన్నారు. మునిగల వీడు మామిడికుంట కాల్వకు రిపేర్ చేయాలన్నారు. లేని పక్షంలో



ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి భూక్య బిక్షపతి మంగ్య నర్సయ్య యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో ఆసుపత్రికి వెళ్లానన్న జగపతిబాబు

జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్ ను పరామర్శించడానికి సినీ ప్రముఖులు పోటెత్తారని, కానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను ఒక్కరూ పరామర్శించలేదంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు జగపతిబాబు ఇవాళ ఓ వీడియో విడుదల చేశారు. ఒక క్లారిటీ కోసం ఈ ట్వీట్ చేస్తున్నానని తెలిపారు. బాలుడు శ్రీతేజ్ ను, అతడి కుటుంబాన్ని పరామర్శించాలనిపించిందని, షూటింగ్ ముగిసిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి కలిశానని వెల్లడించారు. తనకు పబ్లిసిటీ చేసుకోవడం ఇష్టం ఉండదని, అందుకే ఈ విషయం ఇప్పటిదాకా ఎవరికీ చెప్పలేదని, కానీ క్లారిటీ ఇవ్వడం కోసం ఇప్పుడు చెప్పాల్సి వస్తోందని స్పష్టం చేశారు. ఈ దురదృష్టకర ఘటనలో బాధితులైన శ్రీతేజ్ ను, అతడి తండ్రిని, సోదరిని చూడాలనిపించిందని, పలకరించాలనిపించిందని జగపతిబాబు వెల్లడించారు. మానవతాదృక్పథంతో ఆసుపత్రికి వెళ్లానని, అక్కడి పరిస్థితి చూశాక పాజిటివ్ గా అనిపించిందని, కోలుకునేందుకు అవకాశాలున్నాయనిపించిందని అన్నారు. త్వరగా ఆరోగ్యవంతుడవ్వాలని కోరుకుంటున్నానని జగపతిబాబు తెలిపారు.

# స్పెషల్ సమ్మరీ రివిజన్ 20బి 25 పై సమీక్ష సమావేశం...

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి ఎలెక్టల్ రోల్ అబ్జర్వర్, బాల మాయాదేవి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22,ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తో కలిసి ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి,స్పెషల్ సమ్మరీ రివిజన్ 20 -25, పై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్డ్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు, పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8, లను వెంటనేపరిష్కరించాలని, దివ్యాంగ ఓటర్లను, గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి యొక్క సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్కు పంపాలన్నారు, నాణ్యమైన ఓటరు ఏపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయాలన్నారు, ఓటర్ అవగాహన పై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్స్ ద్వారా డిగ్రీ కాలేజెస్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్ కాలేజ్ అన్ని విద్యాసంస్థలలో కార్యక్రమాలు నిర్వహించి ఓటరు నమోదు ఓటు హక్కు పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు,అన్ని పోలింగ్ కేంద్రాలలో , దివ్యాంగుల కోసం ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల, విద్యుత్ సరఫరా సౌకర్యం, అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కు సంబంధించి షెడ్యూలు ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ కు వివరించారు,అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని సూచించారు, వసతి గృహంలోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు,పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని 100% ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు,వసతి గృహంలో సానిటేషన్ పక్కగా నిర్వహించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సరిచూసుకోవాలని, పిల్లల యొక్క మానసిక, విద్య, వైద్య స్థితిగతులను ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని, అన్నారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీర బ్రహ్మచారి, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీఓలు గణేష్, కృష్ణవేణి, స్వీప్ నోడల్ అధికారి మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సంబంధిత అధికారులు తహసీల్దారులు ఎలక్షన్ సూపర్డెంట్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించాం: సీపీ

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్పందించారు. అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తాము తిరస్కరించామని చెప్పారు. అయితే, అనుమతి లేదన్న విషయాన్ని థియేటర్ వాళ్లు అల్లు అర్జున్ కు చెప్పారో, లేదో తెలియదని అన్నారు. ఈ సందర్భంగా... అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా ప్రజలకు వాహనం పైనుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న వీడియోను కూడా సీపీ విడుదల చేశారు. ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడంలేదా? అని వ్యాఖ్యానించారు.సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఈ కేసులో న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకు వెళతామని చెప్పారు. తొక్కిసలాట వేళ... థియేటర్ లో ఉన్న అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. ఆ రోజున విధుల్లో ఉన్న పోలీసు అధికారులతోనూ సీపీ తన ప్రెస్ మీట్లో మాట్లాడించారు. అక్కడున్న రెండు థియేటర్లకు ఒకటే ఎంట్రీ, ఎగ్జిట్ ఉన్నందున అల్లు అర్జున్ ను రావొద్దని చెప్పామని ఓ పోలీసు అధికారి స్పష్టం చేశారు. ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో తాను కూడా చనిపోతానేమో అనుకున్నానని వెల్లడించారు. తొక్కిసలాట విషయాన్ని అల్లు అర్జున్ మేనేజర్ కు తెలియజేశామని... ఓ మహిళ చనిపోయింది, బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని చెప్పామని వివరించారు. కానీ, అల్లు అర్జున్ వద్దకు మేం వెళ్లేందుకు ఆ మేనజర్ ఒప్పుకోలేదని స్పష్టం చేశారు. అల్లు అర్జున్ అక్కడ్నించి వెళ్లిపోకుంటే పరిస్థితి చేయి దాటిపోతుందని చెప్పామని, అయినప్పటికీ వినిపించుకోలేదని, సినిమా మొత్తం చూసి వెళ్లడానికే అల్లు అర్జున్ నిర్ణయించుకున్నారని ఆరోపించారు. దాంతో, డీసీపీ వెళ్లి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారని ఆ పోలీసు అధికారి వెల్లడించారు.

# ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**- నిన్న ప్రెస్ మీట్ పెట్టిన అల్లు అర్జున్**
**- అల్లు అర్జున్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన**
**- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని స్పష్టీకరణ**



టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ నిన్న ప్రెస్ మీట్ లో చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఎదురుదాడిగా మాట్లాడడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రికి అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన ఇమేజ్ ను దెబ్బతీశారని అల్లు అర్జున్ మాట్లాడుతున్నారని... బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు తన లీగల్ టీమ్ ఒప్పుకోవడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కోమటిరెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.

# రుణమాఫీ డబ్బులను రైతులకు చెల్లించాలి

## బ్యాంకు అధికారులకు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం



హాజీపూర్, : రెండవ విడుత రుణమాఫీ డబ్బులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా చెల్లించాలని బ్యాంకు అధికారులను కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో రుణమాఫీ నగదు చెల్లింపు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడుత రుణమాఫీలో భాగంగా రూ.లక్ష నుంచి రూ. లక్షా యాభైవేల వరకు రుణం గల రైతులకు నగదు చెల్లిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండవ విడుత రుణమాఫీలో 14,104 మంది రైతులకు రూ.136, 46,56,254 అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రుణమాఫీ నగదు మొత్తాన్ని రైతుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికా బద్ధంగా నగదు చెల్లించాలన్నారు. రైతులు ఏదైనా సమాచారం కోసం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ఫోన్ నం. 08736-250501లో గానీ మండల వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. రైతుల పట్ల బ్యాంక్ అధికారులు, సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని, జవాబుదారితనంతో వ్యవహరించాలని ఆదేశించారు. రెండవ విడుత రుణమాఫీ ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల తహసీల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ధరణి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ ను పరిశీలించారు. భూముల సర్వే నంబర్లు, విస్తీర్ణం, పేర్లు, ఇతర వివరాల మార్పుల సవరణ కోసం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తు తిరస్కరణకు కారణాన్ని నమోదు చేయాలని తెలిపారు. కులం, ఆదాయం, నివాసం, కుటుంబ సభ్యుల, తదితర సర్టిఫికెట్ల జారీలో జాప్యం చేయవద్దని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రావ్ దేశ్‌పాండే, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పటిష్ట భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసిన గవర్నర్ పర్యటన





మెదక్ జిల్లా డిసెంబర్ 22: తెలంగాణ పత్రిక : జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారి పర్యటన పటిష్ట పోలీసు భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసింది గవర్నర్ మొదటగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోకి రాగా జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి,సాదర స్వాగతం పలికి పూల మొక్కను అందించినారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించినారు. గవర్నర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ముచ్చటించినారు. మెదక్ చర్చి 100 సం:రాలు పూర్తి అయిన సందర్భంగా సుప్రసిద్ధ మెదక్ చర్చ్ ని సందర్శించి ప్రత్యేక ప్రార్థన లో పాల్గొన్నారు. ప్రార్థనలు ముగించుకొని కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ జరిగిన నృత్య ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి వారికి ప్రేరణాత్మక ప్రసంగన్ని ఇచ్చారు. తరవాత రాష్ట్ర గవర్నర్ పిల్లలతో కలసి బోజనం చేసి పర్యటనను ముగి%శీ%చుకొని తిరుగు బయలుదేరు వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతను జిల్లా ఎస్పీ.ఉదయ్ కుమార్ రెడ్డి బందోబస్త్ ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ అబినందనలు తెలిపారు .

# అర్హులందరికీ రెండో విడుత రుణమాఫీ:కలెక్టర్



నస్పూర్ : అర్హులైన రైతులందరికీ రెండో విడుత రుణమాఫీని ప్రణాళికాబద్ధంగా అమలు చేసిన ట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రెండో విడుత రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి కల్పన, డీఆర్డీవో కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రుణమాఫీ రెండో విడుతలో రూ.లక్ష నుంచి 1.50 లక్షల వ రకు రుణ మాఫీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండో విడుతలో 14104 మంది రైతులకు రూ.138,46, 56,254 అందించినట్లు తెలిపా రు. మొదటి విడుతలో 28727 మంది రైతులకు రూ. 151,27,19,35ను వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రైతుల సందేహాలు, సమస్యలపై కంట్రోల్ రూమ్ 08736-250501 ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. బ్యాంకు అధికారులు, సిబ్బంది రైతుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం ఇద్దరు రైతులకు రుణమాఫీ చెక్కులను అందించారు. ౖతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రెండో విడుత రుణమాఫీ పథకాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు.హైదరాబాద్ లోని తెలంగాణ శాసనమండలి ప్రాంగణం నుంచి రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులతో కలిసి రెండో విడుత రైతు రుణమాఫీ పథకం నిధులను వర్చువల్ విధానం ద్వారా విడుదల చేసిన నేపథ్యంలో కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జ్యోషితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ విడుతలో రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రుణం మాఫీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 14,623 మంది రైతులకు రూ.153,34,94379 కోట్లను వారి ఖాతాలు జమ చేస్తామని తెలిపారు. రుణమాఫీలో ఏవైనా సమస్యలుంటే కలెక్టరేట్‌లోని ఏర్పాటు చేసిన కంట్రోల్ రూవ్ లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. రైతులకు బ్యాంకు అధికారులు ఇబ్బంది కలిగించవద్దని ఆదేశించారు. అనంతరం రూ.153 కోట్లు రుణమాఫీ చెకును అధికారులతో కలిసి ఆవిషరించి ఐదుగురు రైతులకు రుణమాఫీ చెకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో రెనె హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం


## ముఖ్య అతిథిగ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,





జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద స్వామి మినీ స్టేడియంలో ఆదివారం రోజున రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని.. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చున్నారు. శిబిరంలో పలువురికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లత జగన్, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ స్వామి, డాక్టర్ అజయ్ కృష్ణ, నర్సింగ్ స్టాఫ్ రామ కృష్ణ, ప్రభాకర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతంరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖలో బదిలీలు



వేములవాడ: దేవాదాయ, ధర్మాధాయ శాఖలో బదిలీలు చేస్తూ రాష్ట్ర దేవాదాయ కమిషనర్ కార్యాలయం నుంచి బుధవారం రాత్రి ఉత్వర్వులు ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అసిస్టెంట్ కమిషనరేట్ పరిధిలో అసిస్టెంట్ కమిషనర్‌తోపాటు జగిత్యాల జిల్లా కొండగట్టు ఆలయానికి డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారిని నియమించారు. అలాగే జిల్లాలోని పలు ఆలయాల ఈవోలను సైతం బదిలీ చేశారు. కరీంనగర్ అస్టిసెంట్ కమిషనర్, కొండగట్టు ఇన్‌చార్జి ఈవోగా ఉన్న ఆకునూరి చంద్రశేఖర్‌ను మెదక్ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. అలాగే హైదరాబాద్ ఎండోమెంట్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ కమిషనర్ ఎం రామకృష్ణారావును కొండగట్టు ఆలయ ఈవోగా నియమించారు. గ్రేడ్-1 ఈవోగా ఉండి ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న కే సుధాకర్‌ను కరీంనగర్‌లోని మారెట్ రోడ్డు వేంకటేశ్వర స్వామి ఆలయానికి బదిలీ చేశారు. కరీంనగర్‌లోని హనుమాన్ సంతోషి మాత ఆలయ ఈవోగా ఉన్న నాగుల అనిల్ కుమార్‌ను తిమ్మాపూర్ మండలం నల్లగొండ సీతారామలక్ష్మి నరసింహస్వామి ఆలయానికి బదిలీ చేశారు. కరీంనగర్‌లోని విజయగణపతి సాయిబాబా దేవాలయం ఈవో ఏ మారుతిని మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ఈవోగా నియమించారు. కరీంనగర్ మంకమ్మతోట వేంకటేశ్వరస్వామి ఆలయంలో గ్రేడ్- 3 ఈవోగా ఉన్న నాగారపు శ్రీనివాస్‌ను గ్రేడ్-2 ఈవోగా పదోన్నతి కల్పిస్తూ కరీంనగర్ జ్యోతినగర్ లోని హనుమాన్ సంతోషి మాత ఆలయానికి కేటాయించారు. అలాగే గ్రేడ్-3 ఈవోగా ఉన్న వామన్ రావుకు పదోన్నతి కల్పిస్తూ జగిత్యాలోని దుబ్బ రాజరాజేశ్వర్ స్వామి ఆలయ ఈవోగా బదిలీ చేశారు. పెద్దపల్లిలోని లక్ష్మీనరసింహా స్వామి ఆలయం లో ఈవోగా ఉన్న ఎం శంకరయ్యను మంథనిలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ ఈవోగా బదిలీ చేశారు. అలాగే వేములవాడ ఇన్‌చార్జి ఈవోగా ఉన్న డీసీ వినోద్ రెడ్డికి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. 2020 జూలైలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆకునూరి చంద్రశేఖర్ ఉమ్మడి జిల్లాలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరతో పాటు, ఇల్లందకుంట, మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారుల సమన్వయంతో నిర్వహించారు. కొండగట్టు అంజన్న స్వామి ఆలయానికి ఇన్‌చార్జిగా ఉన్న క్రమంలో సైతం తనదైన మృదు స్వభావంతో పలు క్లిష్ట సమయాల్లో బాధ్యతలు నిర్వర్తించి గుర్తింపు తెచ్చుకున్నారు.

# సాంకేతికతకు అగ్రస్థానం.. ఐఐటీ బాంబే




అడవిదేవులపల్లి:ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబే భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఒకటి. దీనిని 1958లో ముంబయిలోని పొవాయిలో 545 ఎకరాల విస్తీర్ణంలో స్థాపించారు. 100 మంది విద్యార్థులతో మొదలైన విద్యాలయం ఇప్పుడు 10 వేల మందికి చేరుకుంది. ఇక్కడ 15 కోర్సుల్లో 1,204 మందికి ప్రవేశం కల్పిస్తున్నారు. 2023లో అత్యధిక వార్షిక వేతనం రూ.3.67 కోట్లు అందుకున్న వారు ఈ క్యాంపస్ నుంచే ఉన్నారు. గతేడాది 50 జేఈఈ అడ్వాన్స్‌డ్ టాపర్లలో 46 మంది దీన్నే ఎంచుకున్నారు. విశాలమైన క్యాంపస్, ప్రైమ్ లొకేషన్, గొప్ప ప్లేస్‌మెంట్స్, ప్రీమియర్ రీసెర్చ్ సదుపాయాలు, ప్రపంచస్థాయి సిబ్బంది కలిగి టాపర్లను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ఐఐటీ బాంబేలో పీజీ(ఎం.టెక్) చేస్తున్న మిర్యాలగూడకు చెందిన వడత్య వేదశ్రీపలు విషయాలు పంచుకున్నారిలా.. ‘ నాన్న వెంకట్రాం నాయక్ పెద్దవూర మండలం పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, అమ్మ లావూరి పద్మ మిర్యాలగూడ మండలం జాలుబాయితండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. 2019లో బాంబే ఐఐటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో చేరి.. 2023లో ఇంజినీరింగ్ పూర్తిచేసుకుని 2023 ఆగస్టు నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ‘ఎలక్ట్రానిక్ పవర్ సిస్టమ్’పై పీజీ(ఎంటెక్) చేస్తున్నా. విద్యార్థుల్లో ఆలోచన, ఆత్మస్థైర్యం పెంచేలా బోధన సాగుతోంది. పుస్తకాల్లో లేని ప్రశ్నలు పరీక్షల్లో వస్తుండడంతో తాము నిరంతరం గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఆన్‌లైన్‌లో సమాచారం సేకరించి నోట్స్‌ని ఏర్పాటు చేసుకుంటాం. పలు అంశాలపై చేసిన పరిశోధన పత్రాలను పరిశీలనకు పంపినప్పుడు, ప్రొఫెసర్లు పరిశీలించి, ఉత్తమమైనవాటిని ఇతరుల కోసం ఆన్‌లైన్‌లో పెడతారు. హాస్టళ్లు, మెస్‌ల నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యం ఉంటుంది.

నెలవారీగా సమావేశాలు నిర్వహించి ప్రొఫెసర్ల పనితీరు, విద్యార్థుల సమస్యలపై చర్చిస్తారు.కళాశాల చుట్టూ చెట్లూ, సరస్సు,కొండలు ఉండడంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ఆంధ్ర-తెలంగాణలో నిర్వహించే వినాయక చవితి, దసరా, శ్రీరామనవమితో పాటు ఉత్తరాదిన నిర్వహించే దుర్గామాత ఉత్సవాలను క్యాంపస్‌లో ఘనంగా నిర్వహిస్తారు. సాంకేతిక తతో పాటు, సాంస్కృతిక కళావారధిగా నిలుస్తుం డడంతో ఇది అగ్రస్థానంలో కొనసాగుతోందని’ చెప్పుకొచ్చింది. ఐఐటీ బాంబే అనేక సంఘాలను కలిగి ఉంది. సొసైటీలు, క్లబ్‌లు, ఇన్‌సింక్-డ్యాన్స్‌క్లబ్, ఫైన్‌ఆర్ట్స్ క్లబ్, ఫోర్త్‌వాల్ క్లబ్, లైఫ్‌స్టైల్ క్లబ్, మూడ్ ఇండిగో సాంస్కృతిక ఉత్సవాలు ప్రధా నమైనవి. నాటకాలు, సాహిత్యం, కళలు, లలితకళలు, సంగీతం, పండగల నిర్వహణ వంటి పలు అంశాలు ఐఐటీ బాంబేని అగ్రస్థానంలో నిలిపాయి.

# బాధ్యతాయుతంగా వైద్య సేవలందించాలి:కలెక్టర్



కాగజ్‌నగర్, : ప్రభుత్వ దవాఖానలో రోగులకు బాధ్యతాయుతంగా వైద్య సేవలందించాలని వైద్యులు, సిబ్బందిని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎల్లాగౌడ్ తోట ప్రాంతంలోని సామాజిక 30 పడకల ప్రభుత్వ దవాఖానను అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ల్యాబ్, రక్త నిల్వలు, రిజిష్టర్లు, మందుల రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. దవాఖాన ఎదుట బురదమయమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని మున్సిపల్ డీఈ రమాదేవిని ఆదేశించారు. సిర్పూర్(టీ), బెజ్జూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలతో మెరుగైన వైద్య సేవలందించేలా తీసుకుంటామన్నారు. వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ మండలంలోని బసంత్‌నగర్‌లో కడక్ నాథ్ అమిత్ మండల్ కోళ్ల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు. మహిళా శక్తి కింద చేపట్టనున్న కోళ్ల పెంపకం కేంద్రాన్ని పరిశీలించారు. మహిళా శక్తి పథకం కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హులకు కోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెనూ ప్రకారం పోషకాహారం సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాసర్‌తో కలిసి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు పౌష్టికాహారం అవసరమైన మందులను అందించడంపై యూనిసెఫ్ ప్రతినిధులు, పోషణ్ అభియాన్ సమన్వయకర్తలు, ఆహార విభాగం సమన్వయకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నామని, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో అనారోగ్యంతో విద్యార్థిని మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థిని కుమ్రం లక్ష్మి కళాశాల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రెండు రోజుల క్రితం జ్వరంతో మృతి చెందిందని ఆరోపించారు. పది రోజులుగా జ్వరంతో ఇబ్బంది పడుతుంటే అకడ పని చేస్తున్న సిబ్బంది పారాసిటమల్ గోలీలు ఇచ్చి సరిపెట్టారని, మెరుగైన వైద్యం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినిని ఇంటికి పంపించాలని తల్లిదండ్రులు కోరినా పంపించలేదన్నా రు. విద్యార్థిని ఆరోగ్యం విషమించిన తర్వాత తల్లిదండ్రులకు అప్పాజెప్పారని, అదే రోజు రాత్రి విద్యార్థిని ఆరోగ్యం క్షీణించి మృతి చెందిందని తెలిపారు. విద్యార్థిని మృతికి కారణమైన ప్రిన్సిపాల్, ఏఎన్‌ఎం, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విద్యార్థిని కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. జిల్లాలో అన్ని వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకనంద్, గొడిసెల కార్తిక్, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షురాలు. కోరంగేమాల శ్రీ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి, దుర్గం దినకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీ లోకి చేరిక

నర్సంపేట డిసెంబర్ 22( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చ నాయకురాలు సుత్రపు సరిత ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నుండి బీజేపీ పార్టీ లోకి 18 వ వార్డు కు చెందిన మండల రాజేష్ మరియు కొయ్యేడి మోహన్ బాబు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా రెడ్డి గారి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి: కలెక్టర్

నల్గొండ:ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తడిసిన పాత ఇళ్లు, మట్టి మిద్దెలు పడిపోయి ప్రాణహాని జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి ఇళ్ల నుంచి ప్రజలను తక్షణమే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలపై ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరె న్స్ నిర్వహించారు. రహదారులపై నీరు ప్రవహిస్తున్న చోట రవాణా పునరుద్ధరణ చేయాలని, విద్యుత్తు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడిన చోట తగు చర్యలు తీసుకోవాలన్నారు.లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని బయటకు పంపాలని ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుం చి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో, పంచాయతీ